సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక
సంపుటి: 17 | సంచిక: 151
పేజీలు: 08 | వెల: రూ.2:00
హైదరాబాద్ | శుక్రవారం 29 మే 2026
Published from Hyderabad, Vijayawada.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్

### కేంద్రం, ఎన్సీఈఆర్టీలకు సుప్రీం నోటీసులు


న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): ఎన్సీఈఆర్టీలో త్రిభాషా సూత్రానికి సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీలకు నోటీసులు జారీ చేసింది. జులై 1వ తేదీ నుంచి 9, 10వ తరగతి విద్యార్థులు తప్పనిసరిగా మూడు భాషలు అభ్యసించాలని సీబీఎస్ఈ ఇటీవల నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను పరిశీలించేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ క్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలతో కూడిన ధర్మాసనం మిగతా 5 లో..



### సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

#### కేంద్రానికి సిఫార్సు చేసిన కొలీజియం

న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): సుప్రీంకోర్టుకు కొత్తగా ఐదుగురు న్యాయమూర్తుల నియామకానికి రంగం సిద్ధం అయింది. సర్వోన్నత న్యాయస్థానంలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల పోస్టుల భర్తీకి సుప్రీంకోర్టు కొలీజియం కసరత్తు చేపట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి మిగతా 2 లో..



### ఎకరం రూ.237 కోట్లు..

#### రాయదుర్గంలో రియల్ సంచలనం

హైదరాబాద్,మే28(సాక్ష్యం): హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ మరోసారి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కేవలం ఐటీ కారిడార్‌కే పరిమితం కాకుండా, గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా మారుతున్న భాగ్యనగరం తన రికార్డులను మిగతా 2 లో..



### ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

#### డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ ఇళ్లు కట్టిన ఘనత మాది
#### పొంగులేటి సవాల్‌పై కేటీఆర్ ప్రతిసవాల్

హైదరాబాద్,మే28(సాక్ష్యం): సవాళ్లు చేయడం, పారిపోవడం కాంగ్రెస్ నేతలకు అలవాటేనని మిగతా 2 లో..

## చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం

- అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి
- ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు
- ప్రపంచ భద్రత కోసం ప్రయత్నిస్తున్నాం
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు



మాస్కో,మే28(సాక్ష్యం): ఇరాన్‌తో శాంతి చర్చలు కొనసాగిస్తున్నామని చెబుతూనే మరోవైపు అమెరికా సైనిక చర్యలకు దిగుతోంది. పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ మిలిటరీ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో పలు ఇరాన్ డ్రోన్లను కూల్చివేసినట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. హర్మూజ్ ప్రాంతంలో తమ సైన్యానికి ముప్పు పెరుగుతోందని, అందుకే ముందస్తు చర్యగా ఈ దాడులు చేపట్టామని అధికారులు తెలిపారు. ఇక ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలపై అమెరికా అధ్యక్షుడు మిగతా 5 లో..

# ‘రాజీ’నామా

## ఎట్టకేలకు సిద్ధరామయ్య రాజీనామా

### గవర్నర్ కార్యదర్శికి రాజీనామా లేఖ అందచేత
### అధిష్ఠానం ఆదేశాల మేరకు వైదొలుగుతున్నట్లు ప్రకటన
### జాతీయ రాజకీయాలకు వెళ్లే ఆలోచన లేదని వెల్లడి



బెంగళూరు,మే28(సాక్ష్యం): కర్నాటకానికి తెరపడింది. గతకొంతకాలంగా ఊహాగానాలతో సాగిన రాజకీయాలు మలుపు తిరిగాయి. కర్నాటకలో సిద్ధరామయ్య జమానా ముగిసింది. ఎట్టకేలకు కర్ణాటకలో నాయకత్వ మార్పు చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం డీకే శివకుమార్‌తో కలిసి ఆయన లోక్‌భవన్‌కు వెళ్లారు. అయితే, ఆ సమయంలో గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యదర్శికి సిద్ధరామయ్య తన రాజీనామా లేఖను సమర్పించారు. ఈ విషయాన్ని గవర్నర్ ప్రత్యేక కార్యదర్శి సైతం ధ్రువీకరించారు. సీఎం రాజీనామా లేఖను తీసుకున్నామని, గవర్నర్ తిరిగొచ్చాక దీనిపై నిర్ణయం తీసుకుంటారని వెల్లడించారు. గహ్లోత్ ఈ సాయంత్రం బెంగళూరు చేరుకోనున్నారు. అనంతరం మంత్రులు డీకే శివకుమార్, పరమేశ్వరతో కలిసి సిద్ధరామయ్య మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం సూచనలతో సీఎం పదవికి రాజీనామా చేశా. హైకమాండ్ ఆదేశాలకు అందరం కట్టుబడి ఉంటాం. రాష్ట్ర ప్రయోజనాల కోసమే వైదొలిగా. మిగతా 2 లో..

**కర్ణాటక ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికే సిద్ధరామయ్య ఢిల్లీ వెళ్లారు. తదుపరి ప్రభుత్వ ఏర్పాటుపై అధిష్ఠానంతో చర్చించేందుకే ఆయన హస్తిన వెళ్లినట్లు అధికార వర్గాలు తెలిపాయి. తదుపరి ముఖ్యమంత్రిగా భావిస్తున్న డీకే శివకుమార్ కూడా ఢిల్లీకి పయనమయ్యారు. కాంగ్రెస్ వర్గాల సమాచారం ప్రకారం కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చించనున్నారు. ప్రస్తుతం శివకుమార్ నిర్వహిస్తున్న కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి మరొకరిని ఎంపిక చేయడంపైనా చర్చించే అవకాశముంది. రాజ్యసభకు, జాతీయ రాజకీయాల్లోకి వెళ్లబోనని చెబుతున్న సిద్ధరామయ్య, తదుపరి కర్ణాటక ప్రభుత్వంలో ఎలాంటి పాత్ర పోషించనున్నారనేది కూడా ఆసక్తికరంగా మారింది.**

## సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

#### పరస్పర సహకారంతో జలవివాదాల పరిష్కారం
#### కెన్-బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టుపై మోడీ సమీక్ష

న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): అంతర్రాష్ట్ర జల వివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని రాష్ట్రాలకు ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. సకాలంలో అనుమతులు, సాంకేతికత ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఈ సమస్యలను అధిగమించాలన్నారు. ఈ విషయంలో కెన్–బెట్వా ప్రాజెక్టు ఓ మిగతా 5 లో..




### ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

#### పకడ్బందీ చర్యలకు దిగిన కేంద్రం

న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): నీట్ పేపర్ లీక్ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాంతో మే 3న జరిగిన ప్రవేశపరీక్ష రద్దు కావడంతో.. జూన్ 21 రీటెస్ట్ నిర్వహించేందుకు కేంద్ర విద్యాశాఖ నిర్ణయించిన సంగతి తెలిసిందే. మిగతా 5 లో..

## తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత

- తెలుగు జాతి గర్వించదగ్గ మహానేత ఎన్టీఆర్
- మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదు
- ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు రాష్ట్ర ఆత్మగౌరవ ప్రతీక
- కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీఆరే!
- విగ్రహం ఏర్పాటులో విమర్శలకు తావులేదు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అమీర్‌పేటలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరణ





హైదరాబాద్,మే28(సాక్ష్యం): హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రివనం జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఘనంగా ఆవిష్కరించారు. కాంగ్రెస్ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం ఏమిటని చాలా మంది విమర్శిస్తున్నారని.. మిగతా 2 లో..

## రానున్న ఐదేళ్లలో 200 ఇంటర్ సిటీ రైళ్లు

### ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ఇక్కడే: అశ్వినీ వైష్ణవ్

### పూర్తి కావచ్చిన కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్

న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): కాజీపేటలో రైళ్ల తయారీ యూనిట్ పూర్తి కావొచ్చిందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. త్వరలో అక్కడ ఇంటర్ సిటీ రైళ్ల తయారీ ప్రారంభమవుతుందని చెప్పారు. కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌పై అశ్వినీ వైష్ణవ్ కీలక సమీక్ష నిర్వహించారు. రానున్న ఐదేళ్లలో ఈ యూనిట్ 200 ఇంటర్‌సిటీ రైళ్లను తయారు చేస్తుందన్నారు. మిగతా 5 లో..



### ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు..

- అన్ని శాఖల లబ్ధిదారుల డేటా సమీకరణ
- పారదర్శక సేవలకు ప్రత్యేక చర్యలు
- రాష్ట్ర సీఎం రేవంత్ కీలక ఆదేశాలు జారీ

హైదరాబాద్,మే28(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో ఉండేలా సమగ్ర సంక్షేమ కార్డును (యూనిఫైడ్ కార్డ్ ) రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డ్ మిగతా 5 లో..

# సంపాదకీయం

## తమిళ రాజకీయాల్లో విజయ్ ఎత్తులు !

తమిళనాడు రాజకీయాలు రసవత్తర మలుపులు తిరుగుతున్నాయి. మద్దతుల ఇచ్చిన అన్నా డిఎంకె ఎమ్మెల్యేలు మళ్లీ పళనిస్వామి చెంతకు చేరారు. మేమంతా మీ వెంటే అని ప్రకటించారు. ఈ ప్రభుత్వం ఎక్కువ కాలం మనలేదని డిఎంకె నేత స్టాలిన్ ఇప్పటికే శాపనార్థాలు పెట్టారు. ఈ స్థితిలో కాంగ్రెస, లెఫ్, ముస్లిం పార్టీల మద్దతు బొటాబొటిగా ఉంది. దీంతో మరో ఐదేళ్లపాటు లాక్కురావడం అంత సులభం కాదు. ఎందుకంటే ఐదారు సీట్ల మద్దతుతో వారి గొంతెమ్మ కోర్కెలు తీర్చడం సిఎం విజయ్‌కు తలనొప్పిగా పరిణమించవచ్చు. ఈ క్రమంలో సొంతగా బలం కోసం టివికె అధినేత, సిఎం కొత్త ఎత్తులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ద్రవిడ పార్టీలకు చెక్ పెట్టడంతో పాటు తమిళనాట పాతుకు పోయేందుకు రాజకీయంగా ఎత్తులు వేస్తున్నట్లు పరిస్థితులు తెలియచేస్తున్నాయి. చిల్లర పార్టీలతో కలిసి నడిచేకంటే సొంతగా బలం సమకూర్చుకోవడం ఉత్తమమని ఆయన భావనలో ఉన్నారు. అందుకే ఇటీవల అన్నాడిఎంకెకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి విజయ్ పంచన చేరారు. వారు ఉప ఎన్నికల్లో టివికె పార్టీ పక్షాన గెలిస్తే సొంతబలం పెరగవచ్చు. ఇలా సొంత బలం కోసం అవసరమైన ఇతర పార్టీల్లోని ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి గెలిపించుకోవాలన్న ఎత్తుగడలో సిఎం విజయ ఉన్నట్లు సమాచారం. ఓవైపు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో అభిమానం పెంచుకోవడంతో పాటు, పార్టీ బలాన్ని పెంచుకునేలా టివికె చీఫ్ ఎత్తుడగులు సాగుతున్నాయి. అధికారంలో ఉంది మన ప్రభుత్వమే అని డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ పార్టీ కార్యకర్తలతో అన్నట్లు విస్తృత ప్రచారంలో ఉంది. మరో సందర్భంలో విజయ్ ప్రభుత్వం కూలిపోయేందుకు సిద్ధంగా ఉందని ఆయనే వెల్లడించారు. ఈ మాటల్ని అనుసరించి.. టీవీకే ప్రభుత్వాన్ని తాను నియంత్రించేస్థాయిలో ఉన్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది టీవీకేకు మింగుడు పడటంలేదు. మరోవైపు అన్నాడీఎంకే చీలికల కారణంగా మద్దతుగా నిలిచిన 25 మందిలో కొందరు మంత్రి పదవుల్ని ఆశించినట్లు ప్రచారంలో ఉంది. మంత్రివర్గ విస్తరణలో వారికెలాంటి స్థానం లేకపోవడం, కాంగ్రెస్ లో ఇద్దరికి దక్కడంతో పాటు డీఎంకే కూటమిలోని ఐయూఎంఎల్, వీసీకేకు చెరొక మంత్రిపదవి ఇవ్వడంతో అన్నాడీఎంకే చీలిక శ్రేణులు అసంతృప్తిగా ఉన్నట్లు తేలింది. డీఎంకే అధిపత్యం తగ్గించే వ్యూహంలో.. అన్నాడీఎంకే చీలిక ఎమ్మెల్యేలు తమవైపు ఉండటాన్ని లాభంగా మలచుకోవాలని టీవీకే చూస్తోంది. తమ పార్టీలోకి రావాలంటే రాజీనామాలు చేయాలనే షరతు విధించినట్లు విశ్వసనీయంగా చెబుతున్నారు. ఇందులో భాగంగానే నలుగురు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. రాజీనామాలు చేసేందుకు మరికొందరు అన్నాడీఎంకే చీలికవర్గం ఎమ్మెల్యేలు సిద్ధమవుతున్నట్లు సమాచారం. టీవీకేకు అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ రాకపోవడంతో.. ఆ పార్టీకి మద్దతిచ్చే పక్రియలో రెండు ప్రధాన కూటములు ఎవరి ఆట వారు ఆడుతున్నట్లు కనిపిస్తోంది. ఇప్పుడు విజయ్ కొత్త ఆట మొదలుపెట్టారు. పలువురు ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి విజిల్ గుర్తుపై బరిలోకి పంపి.. వారిని గెలిపించి.. ఇతర పార్టీల మద్దతు లేని సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల అసెంబ్లీలో జరిగిన బల ప్రదర్శనలో టీవీకే ప్రభుత్వం అనూహ్య మద్దతు కూడగట్టుకుంది. ఏకంగా 144 ఎమ్మెల్యేల బలాన్ని అందుకుంది. ఈ సంఖ్యలోనే అనేక వ్యూహాలు కనిపిస్తున్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీవీకేపై ఆధిపత్యం కోసం ఇటు డీఎంకే కూటమి, అటు అన్నాడీఎంకే ఓ వర్గం అంతర్గత వ్యూహాల్ని రచించినట్లు తెలుస్తోందంటున్నారు. అంతర్గత నిర్ణయాల కారణంగా తమ కూటమిలోని వీసీకే, ఐయూఎంఎల్, సీపీఐ, సీపీఎం పార్టీలకు చెందిన 8 సీట్లను టీవీకే మద్దతుగా ఇచ్చారు. మరోవైపు టీవీకేతో జట్టుకట్టిన కాంగ్రెస్‌కు 5 సీట్లు, ఏఎంఎంకే నుంచి బయటికి వచ్చి స్వతంత్ర అభ్యర్థిగా మద్దతిచ్చిన కామరాజ్ ఓటు కలిపి.. టీవీకేకు 119 సీట్ల వచ్చింది. కోర్టు ఆంక్షలతో తిరపత్తూర్ ఎమ్మెల్యే ఓటింగ్‌కు పాల్గొనలేదు, తిరుచ్చి తూర్పుస్థానం ఖాళీగా ఉండటం, స్పీకర్ ఓటు లెక్కలోకి లేకపోవడంతో టీవీకే బలం 105గా ఉంది. ఇతరుల మద్దతుతో ఓటింగ్‌కు ముందే మ్యాజిక్ ఫిగర్ దాటినట్లు అంచనాలు వచ్చాయి. ఇక అసెంబ్లీలో ఓటింగ్ జరుగుతున్న క్రమంలో అన్నాడీఎంకే చీలికవర్గం నుంచి అనూహ్యంగా మరో 25 ఓట్లు దక్కాయి. దీంతో బలం 144కు చేరింది. రెండు కూటముల నుంచి టీవీకేకు బలం అందడంతో వచ్చే 6నెలలదాకా ప్రభుత్వం కూలడానికి ఉన్న అడ్డంకులన్నీ తొలగిన్నట్లైంది. మద్దతు పార్టీల సంగతి అటుంచితే.. ఇప్పటికిప్పుడు టీవీకే నెమ్మదిగా బలపడుతోంది. సొంతంగా 107 స్థానాలు దగ్గరున్నాయి. 5 కాంగ్రెస్, ఒక స్వతంత్రతో పాటు ప్రస్తుతం ఖాళీగా ఉన్న 5 అసెంబ్లీ స్థానాల్లో గెలిస్తే.. 118 స్థానాల బలమొస్తుంది. అన్నాడీఎంకే చీలిక వర్గంలోని మరికొందరు రాజీనామాలకు సిద్ధపడి టీవీకే గుర్తుపై పోటీ చేసే అవకాశమొస్తే మ్యాజిక్ ఫిగర్ 118ని దాటి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే అవకాశముందని రాజకీయ విశ్లేషకుల్లో చర్చ సాగుతోంది. తిరుచ్చి ఈస్ట్‌లో విజయ్‌కు 91,381 ఓట్లు వచ్చాయి. ఈయన డీఎంకేపై 27,416 ఓట్లతో గెలిచారు. ఇక్కడ అన్నాడీఎంకే చీలికవర్గ బలం తోడైతే అవలీలగా లక్ష ఓట్లు దాటొచ్చనేది అంచనా. రాజీనామాలు చేసిన స్థానాల్లో.. చెంగల్పట్టు జిల్లా మదురాంతకం(ఎస్సీ), తిరునెల్వేలి జిల్లా అంబాసముద్రం కలుపుకుని ఇప్పుడు తొలి 3 స్థానాల పార్టీలు టీవీకేవైపు ఉండటంతో ఇక్కడ లక్షన్నర ఓట్లకు తగ్గని బలముంది. 4 రాజీనామా స్థానాల్లో తిరిగి టీవీకే అభ్యర్థి గెలిచే అవకాశాలు సమృద్ధిగా ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. ఇలా మరిన్ని స్థానాలు విజయ్‌కి తోడై అవలీలగా, ఒంటరిగా టీవీకే ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, తద్వారా డీఎంకే ప్రభావాన్ని లేకుండా చేయడంతో పాటు స్వేచ్ఛగా పాలన అందించే దిశగా అడుగులు వేసే అవకాశాన్ని టీవీకే పరిశీలిస్తోంది. ఈ సమీకరణాలతో విజయ్ రాష్ట్రంలో మరింత బలపడాలని చూస్తున్నారు. అదే జరిగితే ద్రవిడ పార్టీలకు మనుగడ కష్టమే.

## ఇందిరమ్మ ఇళ్ల సవాల్‌కు కట్టుబడండి

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదని.. డబుల్ బెడ్‌రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్ఎస్ ఓట్లు అడగకూడదని ఇటీవల కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ స్పందించారు. ఆత్మగౌరవ గృహాలు కట్టిన ఆత్మగౌరవ పార్టీ మాది. స్వరాష్ట్రాన్ని సాధించాం.. స్వగృహ స్వప్నాలను సాకారం చేశాం. డబ్బా ఇళ్లు కాదు.. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించాం. 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాకే ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేసిన మంత్రికి మాట నిలబెట్టుకునే దమ్ముందా? శపథం చేయడం కాదు.. చేతనైతే చేసి చూపించాలి. 20 లక్షల గృహ ప్రవేశాలు చేయించాకే.. ఓట్లు అడుగుతాం అనే సవాల్‌కు కట్టుబడి ఉండాలి. హైదరాబాద్ నగరంలో లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించిన ఘనత మాది. రూ.70 వేలతో మేం అగ్గిపెట్టె ఇళ్లు కట్టలేదు. మేం కట్టిన ఒక్కో ఇల్లు.. 7 ఇందిరమ్మ ఇళ్లతో సమానం. వీకెండ్‌లో ప్రజలు ఇళ్లు కూల్చి వికృతానందం పొందుతున్నారు. రెండున్నరేళ్లలో నగరంలో కట్టిన ఇళ్లు ఎన్ని?పడగొట్టిన ఇళ్లు ఎన్ని?.. దీనిపై శ్వేతపత్రం ప్రకటించే ధైర్యం ఉందా? మీరెన్ని ప్రగల్భాలు పలికినా, డైవర్షన్ డ్రామాలు ఆడినా 420 హామీల ఎన్నికల మోసాన్ని ఎండగట్టకుండా వదిలిపెట్టం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# 'రాజీ'నామా

మొదటిపేజీ తరువాయి..

నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశా. దాన్ని గవర్నర్ ఆమోదిస్తారనే విశ్వాసం ఉంది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు సంపూర్ణ మెజార్టీ ఉంది. రాజ్యాంగబద్ధంగా కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నిర్వహణలో నాకు సహకరించిన అందరికీ ధన్యవాదాలు. సీఎంగా నాకు అవకాశమిచ్చిన సోనియా, రాహుల్, ఖర్గేకు కృతజ్ఞతలు. 7 కోట్ల మంది కర్ణాటక ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. రాజ్యాంగమే మా ధర్మం. ప్రజలే మాకు దేవుళ్లు అని సిద్ధరామయ్య తెలిపారు. జాతీయ రాజకీయాల్లోకి రావాలని హైకమాండ్ అడిగింది. రాజ్యసభ సీటు ఆఫర్ చేసింది. కానీ, నేను సున్నితంగా తిరస్కరించా. జాతీయ స్థాయి రాజకీయాలపై నాకు ఆసక్తి లేదు. అయితే, రాజకీయాల నుంచి వైదొలిగే ప్రసక్తే లేదు. ప్రజలు నన్ను 5 ఏళ్ల కాలానికి ఎన్నుకున్నారు. ఇంకా రెండేళ్లు మిగిలి ఉన్నాయి. అప్పటివరకు ఎమ్మెల్యేగానే కొనసాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని, పదవీకాలాన్ని గుర్తుచేసుకుంటూ సిద్ధరామయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. నేను పొరపాటున రాజకీయాల్లోకి వచ్చా. మా కుటుంబంలో అంతకుముందు ఎవరూ రాజకీయాల్లో లేరు. 2006లో కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి హైకమాండ్ నన్ను ఆదరించింది. సీఎం అవుతానని కలలో కూడా అనుకోలేదు. అలాంటిది ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా రెండేసిసార్లు సేవలందించాను. మ్యానిఫెస్టోలో ఇచ్చిన 160 హామీల్లో 158 నెరవేర్చా. మొదటి ఏడాదిలోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశాం. నాపై ప్రతిపక్షాలు వదంతులు ప్రచారం చేశాయి. కానీ, నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం. పదవి కోసం, డబ్బు కోసం ఏనాడూ పాకులాడలేదని సిద్ధరామయ్య వివరించారు. ఈ క్రమంలో అధిష్టానంతో భేటీకి సిద్ధరామయ్య దిల్లీ వెళ్లనున్నట్లు



సమాచారం. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ కానున్నారు. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేల సమావేశానికి సంబంధించి నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. సిద్ధరామయ్య స్థానంలో రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ బాధ్యతలు చేపట్టడం దాదాపు ఖాయంగానే కనిపిస్తోంది. శనివారం జరిగే సీఎల్పీ సమావేశంలో కొత్త శాసనసభాపక్ష నేతను ఎన్నుకునే అవకాశం ఉంది. ప్రమాణస్వీకార కార్యక్రమంపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ సమర్థవంతమైన నేత

మొదటిపేజీ తరువాయి..

ఎవరు ఏమనుకున్నా, ఎలాంటి విమర్శలు చేసినా నేను భయపడను, వెనక్కి తగ్గను అని స్పష్టం చేశారు. తెలుగు జాతి గర్వించదగ్గ మహానేతను గౌరవించడం ఏ పార్టీకి పరిమితం కాదని, అది అందరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. జాతీయ స్థాయిలో ఇందిరా గాంధీ పి.వి. నరసింహారావు వంటి నాయకులను అందిస్తే, తెలుగు రాష్ట్రాల్లో ఎన్టీఆర్ కూడా అదే స్థాయిలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేశారని కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో మాజీ సీఎం కేసీఆర్‌పై నేరుగా విమర్శనాస్త్రాలు సంధించారు. నాడు ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ గానీ, లేదా ఇతర నేతలు గానీ ఈ స్థాయికి వచ్చేవాళ్లా? అని తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. మైత్రివనం వద్ద జరిగిన ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం కేవలం ఒక విగ్రహావిష్కరణలా కాకుండా, రేవంత్ రెడ్డి రాజకీయ చాణక్యానికి వేదికగా మారింది. ఒకవైపు ఎన్టీఆర్ అభిమానులను ఆకట్టుకుంటూనే, మరోవైపు కేసీఆర్ , బీఆర్ఎస్ వైఖరిని ఎండగట్టడంలో రేవంత్ సక్సెస్ అయ్యారు. ఈ పరిణామం తెలుగుదేశం సానుభూతిపరులను కూడా కాంగ్రెస్ వైపు ఆలోచింపజేసేలా ఉందని భావిస్తున్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు



ప్రశ్నించారు.

కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎన్టీ రామారావు అని, ఆయన నీడన బతికి ఈరోజు ఆయన గురించే తక్కువ చేసి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. ఎన్టీఆర్ పేరు చెప్పుకుని రాజకీయం చేస్తూ, ఆయన విగ్రహాల ఏర్పాటును వ్యతిరేకించడం లేదా తక్కువ చేయడం వారి నకిలీ ఆలోచనలకు నిదర్శనమని రేవంత్ ఎద్దేవా చేశారు.సంక్షేమ పథకాల విషయంలో ఎన్టీఆర్ దార్శనికతను రేవంత్ రెడ్డి ఆకాశానికెత్తారు. ఆనాడు ఎన్టీఆర్ ప్రారంభించిన పక్కా ఇళ్ల పథకమే నేటి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పునాది అని ఆయన గర్వంగా ప్రకటించారు. పేదలకు గూడు కల్పించాలనే ఎన్టీఆర్ సంకల్పాన్ని తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. తుమ్మల నాగేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు వంటి నేతలను రాజకీయాలకు పరిచయం చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ వారసత్వాన్ని తాము గౌరవిస్తామని తెలిపారు.కాంగ్రెస్ వేదికలపై ఎన్టీఆర్ నామాన్ని జపించడంపై వస్తున్న రాజకీయ విమర్శలను రేవంత్ రెడ్డి కొట్టిపారేశారు. రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ ఒక వ్యవస్థ అని, ఆయన విగ్రహం అమీర్‌పేట వంటి ప్రాంతంలో ఉండటం తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో ఎన్టీఆర్ వేసిన పునాదులను ఎవరూ విస్మరించలేరని, అలాంటి మహానుభావుడికి నివాళి అర్పించడం 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు.జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు కూడా హాజరయ్యారు.

## సుప్రీంకోర్టుకు ఐదుగురు కొత్త జడ్జీలు..

మొదటిపేజీ తరువాయి..

(జజీ×) జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని కొలీజియం, నలుగురు సీనియర్ హైకోర్టు న్యాయమూర్తులను, ఒక సీనియర్ న్యాయవాదిని సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ జాబితాలో పంజాబ్ హరియాణా హైకోర్టు సీజే జస్టిస్ షీల్ నాగు, బాంబే హైకోర్టు సీజే జస్టిస్ శ్రీచంద్రశేఖర్, మధ్యప్రదేశ్ హైకోర్టు సీజే జస్టిస్ సంజీవ్ సచ్ దేవ, జమ్మూ కశ్మీర్ లడఖ్ సీజే జస్టిస్ అరుణ్ పల్లి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది వి. మోహన ఉన్నారు. సుప్రీంకోర్టులో పేరుకుపోయిన కేసుల భారాన్ని తగ్గించి, న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నియామకాలు అత్యంత కీలకమని కొలీజియం తన సిఫార్సులో పేర్కొంది. కొలీజియం పంపిన ఈ జాబితాను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలించి, కేబినెట్ ఆమోదం కోసం పంపుతుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేయగానే ఈ నియామకాలు ఖరారవుతాయి. ఆ తర్వాత నూతన న్యాయమూర్తులుగా వీరు ప్రమాణ స్వీకారం చేస్తారు. ఈ నియామకాలతో సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య పెరిగి, కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగే అవకాశం ఉంది.

## ఎకరం రూ.237 కోట్లు..

మొదటిపేజీ తరువాయి..

తానే తిరగరాస్తోంది. తాజాగా రాయదుర్గం నాలెడ్జ్ సిటీ పరిసరాల్లో తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ నిర్వహించిన ఈ-వేలంలో భూముల ధరలు కళ్ళు చెదిరే రీతిలో పలికాయి. సర్వే నంబర్ 83/1లోని పాన్ మక్తా ప్రాంతంలో 6 ఎకరాల 29 గుంటల భూమికి నిర్వహించిన వేలంలో, ఒక ఎకరం ఏకంగా రూ.237 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. గతేడాది అక్టోబర్‌లో ఇదే ప్రాంతంలో ఎకరం రూ.177 కోట్లు పలకగా, కేవలం కొద్ది నెలల వ్యవధిలోనే ఆ ధరను మించిపోయి రియల్ ఎస్టేట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. రాయదుర్గంలోని నాలెడ్జ్ సిటీ సమీపంలో ఉన్న ఈ భూమి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనది. ఐటీ కంపెనీలు, హై-రైజ్ టవర్లు, మెట్రో కనెక్టివిటీ ఉండటంతో దేశీయ , అంతర్జాతీయ డెవలపర్లు ఈ వేలంలో పోటాపోటీగా పాల్గొన్నారు. టీజీఐఐసీ నిర్ణయించిన కనీస ధర రూ.139 కోట్లు కాగా, వేలం ముగిసే సమయానికి అది దాదాపు రూ.237 కోట్లకు చేరుకుంది. ముంబై, ఢిల్లీ వంటి మెట్రో నగరాల్లోని అత్యంత ఖరీదైన ప్రాంతాలతో పోల్చినా, హైదరాబాద్‌లోని ఈ ధర ఇప్పుడు భారతీయ రియల్ ఎస్టేట్ రంగంలోనే టాప్ రేంజ్‌లో ఉంది. రాయదుర్గం ప్రాంతానికి ఉన్న డిమాండ్ అంతా ఇంతా కాదు. ఇక్కడి భూమి బంగారం కంటే ఎక్కువ విలువైనదిగా ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. ప్రస్తుతం వేలం వేసిన 6 ఎకరాల స్థలం హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మరియు ఓఆర్ఆర్ కు అత్యంత సమీపంలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. గతంలో కోకాపేట నియోపోలిస్ లో ఎకరం రూ.100 కోట్లు దాటినప్పుడే అందరూ ఆశ్చర్యపోయారు. కానీ, ఇప్పుడు రాయదుర్గం ఆ రికార్డును ఎక్కడికో తీసుకెళ్లిపోయింది. ఈ ఒక్క వేలం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ బూమ్ అగ్రరాజ్యం అమెరికాతో పోటీ పడుతోందంటూ చర్చించుకుంటున్నారు. ఏదేమైనా, ఈ రికార్డు ధర హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను మరోస్థాయికి తీసుకెళ్లిందనడంలో సందేహం లేదు.

## ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ పక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్ (ఔఇఇ÷-జఉ స।బి।బబి)లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తాజాగా జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి పక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ పరీక్షకు సంబంధించి ప్రతి అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని పేర్కొన్నాయి. ఈ రీటెస్ట్‌కు దేశవ్యాప్తంగా 23 లక్షల మంది హాజరుకానున్నారు.



## భారత మామిడిపై జపాన్ నిషేధం

న్యూఢిల్లీ,మే28(సాక్ష్యం): భారత మామిడి ఎగుమతిదారులకు జపాన్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఈ సీజన్‌కు గాను భారత మామిడి పండ్ల దిగుమతులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. భారత్‌లోని క్రిమిసంహారక కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు సరిగా లేవని జపాన్ తనిఖీ బృందం గుర్తించడమే ఇందుకు ప్రధాన కారణం. ఈ పరిణామంతో మామిడి ఎగుమతిదారులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని రెహ్మాన్‌పూర్‌లో ఉన్న ఒక ప్లాంట్‌లో వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ (వీహెచ్ టీ) ప్రక్రియలో లోపాలు ఉన్నట్లు జపాన్ అధికారులు గుర్తించారు. పండ్లను తెగుళ్లు, కీటకాల నుంచి రక్షించడానికి ఈ ప్రక్రియ చాలా కీలకం. ఈ నేపథ్యంలో, మార్చి 2 తర్వాత జారీ చేసిన భారతీయ సర్టిఫికెట్లతో వచ్చే మామిడి షిప్‌మెంట్‌లను అంగీకరించబోమని జపాన్‌కు చెందిన యొకోహామా ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ నిషేధం కారణంగా కేసర్, అల్ఫాన్సో, లంగ్రా, బంగినపల్లి వంటి ప్రసిద్ధ రకాల ఎగుమతులు నిలిచిపోయాయి. భారత మామిడి ఎగుమతిదారులు ఇప్పటికే పలు సవాళ్లతో సతమతమవుతున్నారు. పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఎగుమతులు 20-30 శాతం పడిపోయాయి. రవాణా ఖర్చులు పెరగడంతో పాటు, కంటైనర్ల కొరత కూడా వేధిస్తోంది. మరోవైపు, దేశంలో తీవ్రమైన వడగాడ్పుల వల్ల పంట దిగుబడి తగ్గింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జపాన్ నిషేధం వారిని మరింత కుంగదీసింది. 1986 నుంచి 2006 వరకు కూడా పండ్ల ఈగల కారణంగా జపాన్ భారత మామిడిపై నిషేధం విధించింది.

### బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా నమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ కాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్, బచుపల్లి శాఖ వారు, శ్రీ జంగం నాగభూషణం, S/o. జంగం శంబప్పకు చెందిన **సంగారెడ్డి జిల్లా, పటాన్ చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామంలో గల సర్వే నెం.496, బహిరంగ ప్రదేశంలో నిర్మించిన ఇంటి నెం.6-3/7/2/1/పార్ట్ (పశ్చిమ భాగం), యొక్క విస్తీర్ణం 106.35 చదరపు గజాలు, మరియు** దీని యొక్క సరిహద్దులు: తూర్పున: ఇంటి నెం. 6-3/7/2/1 (తూర్పు భాగం), పడమర: సంగప్ప ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణంలో: జంగం బీరప్ప యొక్క ఇల్లు, పై రుణం మంజూరు చేశారు, యావద్మంది ప్రజలకు ఇందు మూలముగా తెలియజేయునది ఏమనగా, రుణగ్రహీత అనగా శ్రీ జంగం నాగభూషణం, S/o. జంగం శంబప్ప బచ్చుపల్లి బ్రాంచ్, కాన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్‌కు అనుకూలంగా అమలు చేసిన ఒరిజినల్ మెమోరాండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ నెం. 10582/2026, తేదీ 10.04.2026, పటాన్ చెరు కార్యాలయంలో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్‌ను ఇస్నాపూర్ నుండి పటాన్‌చెరుకు మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా గల్లంతైంది అని తెలియవచ్చినది. డాక్యుమెంట్ అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించరాదని సామాన్య ప్రజలు ఇందుమూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించిననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లైయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 7 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లైయిమూ పరిశీలించబడదు .

**మేరెడ్డి నర్సింహ్మా రెడ్డి, అడ్వకేట్**
**ఇంటి నం. 11-13-194/1/4, ప్లాట్ నం. 5, రోడ్ నం. 3, గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట, రంగారెడ్డి జిల్లా-500035**
**ఫోన్ నం. 6301426732**

## అంతరిక్ష రంగంలో హైదరాబాద్ సత్తా..

**పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ పరీక్షను విజయవంతం**
**అబ్యోమ్ స్పేస్‌టెక్, స్వదేశీ పరిజ్ఞానంతో రూపకల్పన**

హైదరాబాద్,మే28(సాక్ష్యం): భారత అంతరిక్ష పరిశోధన రంగంలో హైదరాబాద్ మరోసారి సత్తా చాటింది. నగరానికి చెందిన అబ్యోమ్ స్పేస్ టెక్ అండ్ డిఫెన్స్ స్టార్టప్, దేశంలోనే తొలి పూర్తి స్థాయి స్వదేశీ పునర్వినియోగ లిక్విడ్ రాకెట్ ఇంజిన్ క్వాలిఫికేషన్ టెస్ట్ క్యాంపెయిన్‌ను విజయవంతంగా పూర్తి చేసింది.



మే 27 బుధవారం నాడు మేడ్చల్- మల్కాజ్గిరి జిల్లాలోని శామీర్‌పేటలో ఉన్న కంపెనీకి చెందిన కమర్షియల్ టెస్ట్ ఫెసిలిటీ వద్ద ఈ పరీక్షలు జరిగాయి. సాధారణంగా రాకెట్ ఇంజిన్లను ఒకసారి వాడిన తర్వాత అవి పనికిరాకుండా పోతాయి. కానీ, అబ్యోమ్ స్పేస్ టెక్ అభివృద్ధి చేసిన ఈ ఇంజిన్ మళ్లీ మళ్లీ వాడుకోవడానికి వీలుగా రూపొందించారు. ఈ స్టార్టప్ తన సొంత సాంకేతికతతో, ఎవరి సాయం లేకుండా ఫ్లైట్ రెడీ క్రయోజెనిక్ ఇంజిన్, హోప్ వీటీవీఎల్ పునర్వినియోగ రాకెట్ ప్రోగ్రామ్‌లో భాగంగా ఈ మైలురాయిని అధిగమించింది. పునర్వినియోగ రాకెట్ల వల్ల అంతరిక్ష ప్రయోగాల వ్యయం భారీగా తగ్గుతుంది. ఇంజిన్ సిస్టమ్స్, కంట్రోల్ ఆర్కిటెక్చర్, డేటా సేకరణ వ్యవస్థలు ఇలా అన్నీ మన దేశంలోనే, అబ్యోమ్ శాస్త్రవేత్తల చేతుల్లోనే రూపొందాయి. విదేశీ సాంకేతికతపై ఆధారపడాల్సిన అవసరం తప్పింది. ఇది కేవలం పౌర అవసరాలకే కాకుండా రక్షణ రంగంలో కూడా వ్యూహాత్మక ప్రయోజనాలను అందిస్తుంది. బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్‌లోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్‌లో ఈ స్టార్టప్ రూపుదిద్దుకుంది. కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో జైనల్ అబిదీన్ తెలిపిన వివరాల ప్రకారం ఇది కేవలం ఒక ఇంజిన్ పరీక్ష మాత్రమే కాదని, భారత్‌లో స్వదేశీ పునర్వినియోగ ప్రొపల్షన్ వ్యవస్థ నిర్మాణానికి ఇది బలమైన పునాది అని అన్నారు.

## ఫ్యూచర్ సిటీ దేశానికే తలమానికం

**దేశానికి ఆదర్శంగా ఫ్యూచర్ సిటీ**
**నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రులు**
**భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగర నిర్మాణం**
**మంత్రులు పొంగులేటి, శ్రీధర్ బాబు వెల్లడి**

హైదరాబాద్,మే28(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీ దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా రూపుదిద్దుకుంటోందని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, శ్రీధర్ బాబు పేర్కొన్నారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణంలో ఉన్న ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనం, స్కిల్ యూనివర్సిటీ



నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యూచర్ సిటీని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తోందన్నారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు కేంద్రంగా స్కిల్ యూనివర్సిటీ నిలవబోతోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయం ద్వారా నగర అభివృద్ధి పనులకు మరింత వేగం చేకూరుతుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. స్కిల్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ పనులను తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు మంత్రులు ఆదేశాలు జారీ చేశారు. ఎఫ్‌సీడీఏ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ పనులపై మార్గనిర్దేశర చేశారు. నిర్దేశిత గడువులో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక మౌలిక వసతులతో ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ దేశానికి తలమానికంగా నిలవడం ఖాయమని మంత్రులు స్పష్టం చేశారు.

## ధాన్యం కొనుగోళ్లపై విపక్షాల రాద్ధాంతం

**కావాలనే యాగీచేస్తున్న పలువురు నేతలు**
**ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగుతున్నాయన్న ఉత్తమ్**

హైదరాబాద్,మే28(సాక్ష్యం): తమది రైతు పక్షపాత ప్రభుత్వమని, చివరి గింజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామని రాష్ట్ర సివిల్ సప్లయిస్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. యాసంగి సీజన్‌లో రికార్డు స్థాయిలో 75 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. అయినప్పటికీ ప్రతిపక్షాలు రాజకీయ లబ్ది కోసం ధాన్యం కొనుగోళ్లపై రాద్ధాంతం చేస్తున్నాయని విమర్శించారు. కొనుగోలు పక్రియను ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, రైతులకు ఎక్కడా ఇబ్బందులు



కలగకుండా చర్యలు తీసుకుంటోందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇకపోతే అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని కొని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామని తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఏర్పడిన పరిస్థితులపై మంత్రి అత్యవసర సమీక్ష నిర్వహించామని అన్నారు.

అకాల వర్షాలకు తడిసిన 9,214 టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి వెల్లడించారు. రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలనూ ప్రభుత్వం ఉపేక్షించబోదని అన్నారు. ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలకు 66.75 లక్షల టన్నుల ధాన్యం చేరగా, అందులో 57 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు ఇప్పటివరకు రూ.10,097 కోట్ల చెల్లింపులు జరిగాయని, దీని ద్వారా 8.15 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరిందని వివరించారు. కొనుగోలు చేసిన 57 లక్షల టన్నుల ధాన్యంలో 44.67 లక్షల టన్నులు దొడ్డు రకాల ధాన్యం కాగా, 12.33 లక్షల టన్నులు సన్న రకాల ధాన్యం అని మంత్రి పేర్కొన్నారు. ధాన్యాన్ని మిల్లులకు వేగంగా తరలించేందుకు ఇసుక సరఫరా చేసే లారీలను కొనుగోలు కేంద్రాలకు మళ్లించినట్లు తెలిపారు.

### ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

invent

రిజిస్టర్డ్ ఆఫీస్: భక్తవార్, సూట్ 'బి', గ్రౌండ్ ఫ్లోర్, బ్యాక్‌బే రిక్లమేషన్ స్కీమ్ బ్లాక్ 3, 229, నారీమన్ పాయింట్, ముంబాయి-400021

**స్వాధీనత ప్రకటన [రూల్ 8(1)] (స్థిరాస్తి కోసం)**

అయితే, **ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్** (ఇకపై **"ఇన్వెంట్"**గా పిలవబడును) యొక్క అధీకృత అధికారిగా, ఆల్టమ్ ద్వారా, 29.12.2025 తేదీన నమోదు చేయబడిన అసైన్‌మెంట్ అగ్రిమెంట్ ద్వారా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో చదువబడు రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలనుఉపయోగించి, క్రింద పట్టికలో పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)కు నిర్దేశిత కాలపరిమితిలోగా మొత్తాన్ని తిరిగి చెల్లించమని వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) నిర్దేశిత గడువులోగా చెల్లించాల్సిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సదరు చట్టంలోని సెక్షన్ 13(4)ను, సదరు నిబంధనలలోని రూల్ 8తో కలిపి చదువుతూ, దిగువ పట్టికలో పేర్కొన్న తేదీన, దిగువ సంతకందారు హామీ ఆస్తి(ల) యొక్క **'ప్రతీకాత్మక స్వాధీనాన్ని'** తీసుకున్నట్లుగా రుణగ్రహీత(ల)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

రుణగ్రహీత(లు)/సెక్యూర్డ్ డెటార్(లు) మరియు సాధారణ ప్రజలు ఇందుమూలంగా హెచ్చరించడమైనది ఏమనగా సెక్యూర్డ్ ఆస్తి(ల)కు సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరపవద్దని, ఈ ఆస్తికి సంబంధించి జరిపే ఏ లావాదేవీ అయినా, డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తానికి గాను **'ఇన్వెంట్'** సంస్థ చార్జీకి లోబడి ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తి(ల)ను విమోచించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13, ఉప-సెక్షన్ (8) లోని నిబంధనల వైపు రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత వివరాలు | ఎన్‌పిఏ తేదీ & బకాయి అమౌంట్ | 13(2) తేదీ & స్వాధీనం తేదీ |
|---|---|---|---|
| 1 | మల్లేశం గొల్లపెల్లి (రుణగ్రహీత), స్వప్న గొల్లపెల్లి (సహ-దరఖాస్తుదారు) A/c No.: 1512040100008 | 29-11-2025 రూ. 128448/- 10-12-2025 నాటికి | 10-12-2025 25-05-2026 |

**ఆస్తి వివరణ:** జగిత్యాల జిల్లా, మల్యాల సబ్-రిజిస్ట్రార్ అధికార పరిధిలో, మల్యాల మండలం, మల్యాల గ్రామం, మల్యాల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 216.66 చదరపు గజాల (181.44 చదరపు మీటర్ల) విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన, ఇంటి నెం. 1-1-65 కలిగిన, 818.61 చదరపు అడుగుల R.C.C. ప్లింత్ విస్తీర్ణం గల R.C.C. ఇంటికి సంబంధించిన ఆస్తి యొక్క యావత్తు. **తూర్పున:** మక్బూల్ ఖాన్ స్థలం; **పడమరన:** 44 అడుగుల వెడల్పు రోడ్డు; **ఉత్తరాన:** 18 అడుగుల వెడల్పు రోడ్డు; దక్షిణాన: కడారి నాగలింగం ఇల్లు.

తేదీ: 25.05.2026
ప్రదేశం: మల్యాల

సం/- అధీకృత అధికారి
ఇన్వెంట్ అసెట్స్ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్

### ఫారం నెం యుఆర్సి-2

**చాప్టర్ XXI పార్ట్ I కింద నమోదు గురించి నోటీసు తెలియజేసే ప్రకటన**
**[ కంపెనీల చట్టం, 2013, 374(బీ) సెక్షన్‌ఆర్‌లో, మరియు కంపనీలు (నమోదు అధికృతులైనది) నియమాలు, 2014 రూల్4(1) ప్రకారం ]**

ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనదిగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (అథరైజ్డ్ రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్4 (1) ప్రకారం స్టాల్వార్ట్ లాబొరేటరీస్ పార్టనర్‌షిప్ ఫరం కంపెనీల చట్టం, 2013 యొక్క అధ్యాయం 21 యొక్క భాగము 1 క్రింద షేర్స్‌ద్వారా కంపెనీ లిమిటెడ్‌గా సీఆర్సీలో రిజిస్టర్‌గా దరఖాస్తు చేయుటకు ప్రతిపాదించబడినది.

ప్రతిపాదిత కంపెనీ యొక్క ముఖ్య ఉద్దేశాలు ఇలా ఉన్నాయి:

ఎ) బల్క్‌డ్రగ్స్ (ఏపీఐలు), డోసేజ్ ఫార్మ్స్ మరియు ఫార్మాస్యూటికల్స్, ఫైన్ కెమికల్స్, సాల్వెంట్స్, ముడిపదార్థాలు మరియు డ్రగ్ ఇంటర్మీడియరీస్, బయోటెక్ ఉత్పత్తులు, ఏదైనా ఆయుర్వేదిక్, యునాని, హెర్బల్, న్యూట్రాస్యూటికల్ మరియు కాస్మొటిక్ తయారీలతో సహాబయోటెక్ ఉత్పత్తుల తయారీ, దిగుమతి, ఎగుమతి, కొనుగోలు, విక్రయం, పంపిణీ మరియు వ్యవహారాలు.

ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ ప్లాట్ నెం. 182, ఎల్ఐజి జిఎంఆర్ నివాస్, లక్ష్మీ మెజెస్టిక్ ప్లాజా ఎదురుగా, మయూరి నగర్, మియాపూర్, శేరిలింగంపల్లి, రంగారెడ్డి, తెలంగాణ- 500049, భారతదేశం వద్ద కార్యాలయంలో తనిఖీ చేసుకోవచ్చు.

ఈ దరఖాస్తును ఆక్షేపించే వ్యక్తి ఎవరైనా తమ ఆక్షేపణను లిఖిత పూర్వకముగా ఒక కాపీని పైన పేర్కొన్న రిజిస్ట్రార్ కార్యాలయమునకు పంపడంతో పాటు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సీఆర్సీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసీఏ), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్ 5, ఐఎంటి మానేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా) పిన్‌కోడ్ - 122050 వద్ద రిజిస్ట్రార్‌కు ఈ నోటీసు ప్రచురించబడిన 21 రోజులలోపు తెలియజేయవచ్చు.

తేది: 29-05-2026
ప్రదేశం: హైదరాబాద్

**దరఖాస్తుదారుల పేరు(లు) :**
**స్టాల్వార్ట్ లాబొరేటరీస్ పార్టనర్‌షిప్ తరుపున (పార్టనర్‌షిప్ ఫరమ్)**
**సం/- గౌతు మోహన రామ సుబ్బారావు, గౌతు మాలతి**
**పార్టనర్స్**

### బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINANCE

**రిజిస్టర్డ్ ఆఫీస్:** బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ C/o బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్ ముంబాయి పుణే రోడ్ ఆకుర్ది పుణే 411035
**బ్రాంచ్ చిరునామా:** బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 1వ అంతస్తు, 1 3 338 ఏఆర్ఎం టవర్స్, నంది చౌక్ దగ్గర, కోరుట్ల 505326

**స్వాధీనతా నోటీసు (స్థిరాస్తి కోసం)**

**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8(1)తో చదువబడు అనుబంధం IV ప్రకారం)**

దిగువ సంతకందారు **బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ (BFL)** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్స్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని నిబంధనల ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3 తో చదివిన సెక్షన్ 13(12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, **రిజిస్టర్డ్ పోస్ట్ ("నోటీసు")** ద్వారా డిమాండ్ జారీ చేయబడింది, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి **60 రోజుల** వ్యవధిలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది.
క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు చెప్పిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8తో పాటు చెప్పబడిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని క్రింద వివరించిన ఆస్తిని **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్నారని రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు పేర్కొన్న ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఈ ఆస్తితో ఏదైనా లావాదేవీ ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి ఒప్పంద రేటు ప్రకారం దానిపై వడ్డీతో సహా బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటుంది. **సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టికి తేవడం జరిగింది.**

| నం | లోన్ అకౌంట్ నం. / రుణగ్రహీత(లు) తనఖాదారు(లు) గ్యారెంటర్(లు) పేరు | స్థిరాస్తి యొక్క వివరణ ప్రాపర్టీ యొక్క షెడ్యూల్ | U/s.13(2) నోటీసు తేదీ మరియు U/s.13(2) నోటీసు అమౌంట్ మరియు స్వాధీనత తేదీ |
|---|---|---|---|
| 1. | **LAN: PV44PBL9435139 & P565PBL14262739** **1. అంజయ్య పౌల్ట్రీ ఫామ్ దాని ప్రొప్రైటర్ బానోత్ అంజయ్య** R/o. 1-7/1/6, కొత్తగుట్ట తాండ రుద్రంగి సిరిసిల్ల కరీంనగర్ 505307 సంప్రదించండి: 8374510611 ఇమెయిల్ ఐడి: anjaiah.banoth@gmail.com **ఇక్కడ కూడా**: R/o. ఇం.నం. 1-7/A/7/1 Sy.No. 92/^A/J/2 రుద్రంగి గ్రామం మరియు మండలం రాజన్న సిరిసిల్ల జిల్లా 505307. **2. బానోత్ రేణుక W/o అంజయ్య** R/o. 1-7/A/6 రుద్రంగి రాజన్నసిరిసిల్ల కరీంనగర్ తెలంగాణ 505307 సంప్రదించండి: 9494690602 ఇమెయిల్ ఐడి: banothanjaiah9@gmail.com **3. బానోత్ అంజయ్య S/o బానోత్ పాండయ నాయక్** R/o. 1-7/1/6 కొత్తగుట్ట తాండ రుద్రంగి రాజన్న సిరిసిల్ల కరీంనగర్ తెలంగాణ 505307 సంప్రదించండి: 8374510611 ఇమెయిల్ ఐడి: banothanjaiah9@gmail.com | రాజన్న సిరిసిల్ల జిల్లా 505307, రుద్రంగి గ్రామం మరియు మండలం నందు, సర్వే నం. 92/A/J/2 లో, 286.97 చదరపు గజాలు లేదా 152.46 చదరపు మీటర్లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మించబడిన, ఇంటి నం. 1-7/A/7/1 కలిగిన RCC ఇంటి యొక్క యావత్తు; దీని **సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు:** ఖాళీ స్థలం; **పడమర:** 12 అడుగుల వెడల్పు రోడ్డు; **ఉత్తరం:** గుగులోతు కిషన్ గారి ఖాళీ స్థలం; **దక్షిణం:** బానోతు మగ్య గారి ఖాళీ స్థలం. | **16.02.2026** **రూ 32,90,491/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల తొంభై వేల నాలుగు వందల తొంభై ఒకటి మాత్రమే) **27.05.2026**న మ॥ 02:30 గం॥ల నుండి 03:30 గం॥ల వరకు |

**తేది: 28.05.2026, ప్రదేశం: తెలంగాణ**

**బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ కోసం, అధీకృత అధికారి**

### నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్

NORTHERN ARC

**ప్రధాన కార్యాలయం: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి -మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం గ్రామం, తారామణి, చెన్నై-600113.**

**అనుబంధము-5**
**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనల క్రింద)**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం**

SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద ఈ దిగువ తెలిపిన ఆస్తులను నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు స్వాధీనము చేసుకోవడమైనది. కావున సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా ఈ క్రింద ప్రత్యేకముగా తెలిపిన నియమ నిబంధనలను అనుసరించి నార్తర్న్ ఎఆర్‌సి వారి బకాయిల వసూలు కొరకు ఈ క్రింద తెలిపిన కేసులలో గల తనఖా పెట్టిన ఆస్తి/లు లను SARFAESI యాక్ట్ క్రింద **"ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన ఇ-వేలం వేయబడును.

| రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) ల పేరు | అమ్మకానికి ఉంచిన ఆస్తి/లు లపై వసూలు కొరకు రావలసిన బకాయిలు | ఆస్తి వివరణ |
|---|---|---|
| 1(ఎ). దీపక్ కుమార్, తండ్రి నరేందర్ కుమార్ సింగ్ 2(ఎ). నరేందర్ కుమార్ సింగ్ 3(ఎ) షీలా దేవి 4(ఎ) వినీత్ కుమార్ యాదవ్ | రూ. 41,55,714/- మరియు 14 జనవరి, 2026 నుండి ప్రభావితమగు వడ్డీ + ఇతర చార్జీలు అదనము | తెలంగాణ, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మం॥, జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి క్రింద, కూకట్‌పల్లి గ్రా॥, అస్బెస్టాస్ కాలనీ వద్ద 118.22 చ॥గ॥లు లేదా 98.85 చ॥మీ॥ల విస్తీర్ణములో గల 400.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా కలిగిన ఇంటి నెం. 4-42-177, పిటిఐ నెం. 1140406193 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 20 వెడల్పు రోడ్డు, పడమర: ఇంటి నెం. 4-42-194, ఉత్తరం: ఇంటి నెం. 4-42-176, దక్షిణం: ఇంటి నెం. 4-42-178. |

**అమ్మకం యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి:**

| రిజర్వు ధర | బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది మరియు బయానా (రిజర్వు ధర 10%) | బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం అమ్మకం తేది మరియు సమయం |
|---|---|---|---|
| రూ. 63,30,049/- (రూపాయలు అరవై మూడు లక్షల ముప్పై వేల నలభై తొమ్మిది మాత్రమే) | 13 జూన్, 2026 రూ. 6,33,004/- (రూపాయలు ఆరు లక్షల ముప్పై మూడు వేల నాలుగు మాత్రమే) | రూ. 25,000/- | 15 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు |

**ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం: 06 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు మరియు అధీకృత అధికారి అయిన శ్రీ సునీల్ వెర్మ 9987030148 కు కాల్ చేసి సంప్రదించడం ద్వారా**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నవి:**

1. సదరు ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అధి అలానే" ప్రాతిపదికన 'ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** యొక్క ఆమోదిత సర్వీస్ **ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆక్షన్ టైగర్ అహ్మదాబాద్ (సంప్రదించు వ్యక్తి: శ్రీ రామ్ శర్మ,** సెల్ నెం. **800002397,** ఇ-మెయిల్: **ramprasad@auctiontiger.net** & (సంప్రదించు వ్యక్తి - శ్రీ సునీల్ వెర్మ, సెల్: **9987030148,** ఇ-మెయిల్: **sunil.verma@northernarc.com,** శ్రీ రమేష్ రావు - **8978284555** మరియు సమీర్ సుకె, సెల్: **9152910835,** ఇ-మెయిల్: **Sameer.suke@northernarc.com,** వెబ్‌పోర్టల్: **(http://sarfaesi.auctiontiger.net)** ద్వారా నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ **http://sarfaesi.auctiontiger.net** వద్ద లభించును.
2. ఔత్సిహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు ధరావత్తు సొమ్మును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ఖాతా నెం. **65252037994**కు NEFT/ RTGS ద్వారా డిపాజిట్ చేయవలెను & IFSC Code: **SBIN0009930** లేదా నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ పేరున ఏదైన జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంకు ద్వారా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా కూడా జమ చేయవచ్చును.
3. బిడ్డర్లు వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడి కలిగి ఉండవలెను (ఔత్సాహిక బిడ్డర్లకు అవసరమైన సమాచారము మరియు కేటాయించిన ఐడి & పాస్‌వర్డ్ మెయిల్ ద్వారా తెలియజేయుటకు ఇ-మెయిల్ ఐడి ఖచ్చితముగా తప్పనిసరి)
4. ఔత్సాహిక బిడ్డర్లు ఇఎండి డిపాజిట్ కొరకు యుటిఆర్ నెంబరుతో పాటు ఇ-వేలంలో పాల్గొనుటకు అభ్యర్ధన లెటరు, సెల్ఫ్-అటెస్ట్ కాపీలు అనగా (1) గుర్తింపు ధృవీకరణ (కెవైసి) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాప్‌పోర్ట్ మొ॥గు॥, (2) సమాచారము కొరకు ప్రస్తుత నివాస ధృవీకరణ, (3) బిడ్డరు యొక్క పాన్‌కార్డు, (4) వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడి, (5) బిడ్డరు యొక్క సంప్రదించు నెంబరు (మొబైల్/ల్యాండ్‌లైన్) మొ॥గు॥ లను ధృవీకరణల కొరకు నార్తర్న్ **ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** వారికి **13 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 02.00 గం॥ల వరకు** దాఖలు చేయవలెను. స్కాన్డ్ చేసిన కాపీల యొక్క ఒరిజినల్ పత్రములకు కూడా **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** యొక్క ఇ-మెయిల్ ఐడికి దాఖలు చేయవలెను.
5. **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు పోర్టల్ http://sarfaesi.auctiontiger.net (ఆక్షన్ టైగర్) లో ఏర్పాటు చేసిన యూజర్ ఐడి & పాస్‌వర్డ్ లతో అర్హతగల బిడ్డర్ల యొక్క పాన్‌ను క్షుణ్ణముగా తనిఖీ చేసిన తరువాత అర్హత గల బిడ్డర్ల పేర్లను గుర్తించబడును.
6. బిడ్డు దాఖలుకు పూర్వమే ఆస్తి గురించి ఆసక్తి గల బిడ్డర్లు వారంతవారే తనిఖీ చేసుకొని మరియు తృప్తి చెందుటలో వారిదే బాధ్యత.
7. పైన తెలిపిన ఆస్తుల యొక్క ఇ-వేలం/బిడ్డింగ్ క్షచ్చితముగా నిర్ణీత తేది & సమయములలో నిర్వహించబడును. ఆస్తికి సంబంధించి "బిడ్డు పెంపుదల మొత్తం" కాలము క్రింద తెలిపిన మొత్తం గుణింపులతో బిడ్డర్లు వారి ఆఫర్లను పెంచుకోవచ్చును. ఒక వేళ ఇ-వేలం ముగింపు సమయములోని ఆఖరి 5 నిమిషములలో బిడ్డు వేసినచో అట్టి ముగింపు సమయమును ఆటోమెటిక్‌గా తదుపరి 5 నిమిషాలకు పొడిగించబడును. బిడ్డర్లు ఇ-వేలం ప్రాసెస్ ముగింపు సమయములో అత్యధిక బిడ్డు మొత్తం (రిజర్వు ధరకు తగ్గకుండా) దాఖలు చేసిన వారిని విజేత బిడ్డరుగా ప్రకటించబడును మరియు అట్టి సమాచారమును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్ ఆమోదమునకు లోబడి ఎలక్ట్రానిక్ విధానము ద్వారా తెలియజేయబడును.
8. విజేత బిడ్డరు యొక్క ధరావత్తు సొమ్ము (ఇఎండి) అమ్మకం ముగిసిన తరువాత నిలిపివేయబడును మరియు విజేత కాని బిడ్డర్లకు ధరావత్తును తిరిగి చెల్లించబడును.
9. అమ్మకం ఖరారు/అమ్మకపు సర్టిఫికెట్‌ను కొనుగోలుదారు(లు)/దరఖాస్తుదారు(లు)ల పేరుపై మాత్రమే జారీ చేయబడును మరియు ఏ ఇతర వ్యక్తి పేరు (లు)లపై జారీ చేయబడదు.

**ప్రదేశం: 28 మే, 2026**
**తేది: ఉప్పల్-హైదరాబాద్, తెలంగాణ**

**నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ తరపున**
**అధీకృత అధికారి**

### నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్

NORTHERN ARC

**ప్రధాన కార్యాలయం: 10వ అంతస్తు, ఫేజ్-1, ఐఐటి -మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం గ్రామం, తారామణి, చెన్నై-600113.**

**అనుబంధము-5**
**ఇ-వేలం అమ్మకపు ప్రకటన (రూల్ 8(6)లోని నిబంధనల క్రింద)**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం**

SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13(4) క్రింద ఈ దిగువ తెలిపిన ఆస్తులను నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు స్వాధీనము చేసుకోవడమైనది. కావున సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమేమనగా ఈ క్రింద ప్రత్యేకముగా తెలిపిన నియమ నిబంధనలను అనుసరించి నార్తర్న్ ఎఆర్‌సి వారి బకాయిల వసూలు కొరకు ఈ క్రింద తెలిపిన కేసులలో గల తనఖా పెట్టిన ఆస్తి/లు లను SARFAESI యాక్ట్ క్రింద **"ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే"** ప్రాతిపదికన ఇ-వేలం వేయబడును.

| రుణగ్రహీత(లు)/హామీదారు(లు) ల పేరు | అమ్మకానికి ఉంచిన ఆస్తి/లు లపై వసూలు కొరకు రావలసిన బకాయిలు |
|---|---|
| 1. మెస్సర్స్ శ్రీ సాయి బాబా కమ్యూనికేషన్స్ 2. శ్రీ వెల్దండి నర్సింహరాములు 3. శ్రీమతి వెల్దండి జమున | రూ. 37,28,524/- మరియు 8 మే, 2025 నుండి ప్రభావితమగు వడ్డీ + ఇతర చార్జీలు అదనము. |

**అమ్మకం యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి: ఆస్తి నెం. 1**

| రిజర్వు ధర | బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది మరియు బయానా (రిజర్వు ధర 10%) | బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం అమ్మకం తేది మరియు సమయం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| రూ. 29,14,421/- (రూపాయలు ఇరవై తొమ్మిది లక్షల పధ్నాలుగు వేల నాలుగు వందల ఇరవై ఒక్కటి మాత్రమే) | 13 జూన్, 2026 రూ. 2,91,442/- (రూపాయలు రెండు లక్షల తొంభై ఒక్క వేల నాలుగు వందల నలభై రెండు మాత్రమే) | రూ. 25,000/- | 15 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | సబ్ రిజిస్ట్రార్ భూపాల్‌పల్లి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ మరియు జయశంకర్ భూపాల్‌పల్లి, మొగుల్లపల్లి మం॥, రంగాపురం రెవెన్యూ గ్రా॥ వద్ద 410.11 చ॥గ॥లు లేదా 342.90 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగి 747.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కలుపుకొని ఖాళీ స్థలంతో కూడిన గృహము ఇంటి నెం. 4113 గల ఆస్తి యావదాస్తి. **సరిహద్దులు:** తూర్పు: దాత యొక్క ఖాళీ ప్లాటు, పడమర: సిసి రోడ్డు, ఉత్తరం: దాత యొక్క ఇల్లు, దక్షిణం: పి. చంద్రయ్య యొక్క ఖాళీ ప్లాటు. |

**అమ్మకం యొక్క వివరములు క్రింది విధముగా ఉన్నవి: ఆస్తి నెం. 2**

| రిజర్వు ధర | బిడ్డు దాఖలు కొరకు ఆఖరి తేది మరియు బయానా (రిజర్వు ధర 10%) | బిడ్డు పెంపుదల మొత్తం | ఇ-వేలం అమ్మకం తేది మరియు సమయం | ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| రూ. 12,26,619/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఆరు వేల ఆరు వందల పంతొమ్మిది మాత్రమే) | 13 జూన్, 2026 రూ. 1,22,661/- (రూపాయలు ఒక లక్ష ఇరవై రెండు వేల ఆరు వందల అరవై ఒక్కటి మాత్రమే) | రూ. 25,000/- | 15 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 01.00 గం॥ల వరకు | సబ్ రిజిస్ట్రార్ పర్కాల్ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా జయశంకర్ మరియు పర్కాల్ మున్సిపాలిటీ పరిధిలోని హన్మకొండ జిల్లా, పర్కాల్ మం॥, మేడారం రెవెన్యూ శివారు వద్ద ఎస్‌కె నెం. 611, 55.6 చ॥గ॥లు లేదా 42.406 చ॥మీ॥ల విస్తీర్ణములో గల 361.80 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలుపుకొని ఖాళీ స్థలంతో కూడిన గృహము ఇంటి నెం. 3-1005 గల ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పాలకుర్తి సదానందం యొక్క ఇల్లు, పడమర: మున్సిపాలిటీ రోడ్డు, ఉత్తరం: క్యాతం కోటయ్య యొక్క ఇల్లు ఉమ్మడి గోడ ఇంటి నెం. 3-1004, దక్షిణం: కొత్తగట్టు విశాలాక్షి యొక్క ఇల్లు ఉమ్మడి గోడ ఇంటి నెం. 3-1006. |

**ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం: 06 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల వరకు మరియు అధీకృత అధికారి అయిన శ్రీ సునీల్ వెర్మ 9987030148 కు కాల్ చేసి సంప్రదించడం ద్వారా**

**ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు ఈ క్రింది విధముగా ఉన్నవి:**

1. సదరు ఇ-వేలము "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏదైతే ఎలా ఉందో అధి అలానే" ప్రాతిపదికన 'ఆన్‌లైన్ ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** యొక్క ఆమోదిత సర్వీస్ **ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, ఆక్షన్ టైగర్ అహ్మదాబాద్ (సంప్రదించు వ్యక్తి: శ్రీ రామ్ శర్మ,** సెల్ నెం. **800002397,** ఇ-మెయిల్: **ramprasad@auctiontiger.net** & (సంప్రదించు వ్యక్తి - శ్రీ సునీల్ వెర్మ, సెల్: **9987030148,** ఇ-మెయిల్: **sunil.verma@northernarc.com,** శ్రీ రమేష్ రావు-**8978284555** మరియు సమీర్ సుకె, సెల్: **9152910835,** ఇ-మెయిల్: **Sameer.suke@northernarc.com,** వెబ్‌పోర్టల్: **(http://sarfaesi.auctiontiger.net)** ద్వారా నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్డు ఫారము కలిగిన ఇ-వేలం టెండరు డాక్యుమెంట్ వెబ్‌సైట్ **http://sarfaesi.auctiontiger.net** వద్ద లభించును.
2. ఔత్సిహిక కొనుగోలుదారులు/బిడ్డర్లు ధరావత్తు సొమ్మును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ఖాతా నెం. **65252037994**కు NEFT/ RTGS ద్వారా డిపాజిట్ చేయవలెను & IFSC Code: **SBIN0009930** లేదా నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ పేరున ఏదైన జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంకు ద్వారా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా కూడా జమ చేయవచ్చును.
3. బిడ్డర్లు వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడి కలిగి ఉండవలెను (ఔత్సాహిక బిడ్డర్లకు అవసరమైన సమాచారము మరియు కేటాయించిన ఐడి & పాస్‌వర్డ్ మెయిల్ ద్వారా తెలియజేయుటకు ఇ-మెయిల్ ఐడి ఖచ్చితముగా తప్పనిసరి)
4. ఔత్సాహిక బిడ్డర్లు ఇఎండి డిపాజిట్ కొరకు యుటిఆర్ నెంబరుతో పాటు ఇ-వేలంలో పాల్గొనుటకు అభ్యర్ధన లెటరు, సెల్ఫ్-అటెస్ట్ కాపీలు అనగా (1) గుర్తింపు ధృవీకరణ (కెవైసి) అనగా ఓటర్ ఐడి/డ్రైవింగ్ లైసెన్స్/పాప్‌పోర్ట్ మొ॥గు॥, (2) సమాచారము కొరకు ప్రస్తుత నివాస ధృవీకరణ, (3) బిడ్డరు యొక్క పాన్‌కార్డు, (4) వ్యాలిడ్ ఇ-మెయిల్ ఐడి, (5) బిడ్డరు యొక్క సంప్రదించు నెంబరు (మొబైల్/ల్యాండ్‌లైన్) మొ॥గు॥ లను ధృవీకరణల కొరకు నార్తర్న్ **ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** వారికి **13 జూన్, 2026న ఉ. 11.00 గం॥ల నుండి మ. 02.00 గం॥ల వరకు** దాఖలు చేయవలెను. స్కాన్డ్ చేసిన కాపీల యొక్క ఒరిజినల్ పత్రములకు కూడా **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** యొక్క ఇ-మెయిల్ ఐడికి దాఖలు చేయవలెను.
5. **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలంలో పాల్గొనుటకు పోర్టల్ http://sarfaesi.auctiontiger.net (ఆక్షన్ టైగర్) లో ఏర్పాటు చేసిన యూజర్ ఐడి & పాస్‌వర్డ్ లతో అర్హతగల బిడ్డర్ల యొక్క పాన్‌ను క్షుణ్ణముగా తనిఖీ చేసిన తరువాత అర్హత గల బిడ్డర్ల పేర్లను గుర్తించబడును.
6. బిడ్డు దాఖలుకు పూర్వమే ఆస్తి గురించి ఆసక్తి గల బిడ్డర్లు వారంతవారే తనిఖీ చేసుకొని మరియు తృప్తి చెందుటలో వారిదే బాధ్యత.
7. పైన తెలిపిన ఆస్తుల యొక్క ఇ-వేలం/బిడ్డింగ్ క్షచ్చితముగా నిర్ణీత తేది & సమయములలో నిర్వహించబడును. ఆస్తికి సంబంధించి "బిడ్డు పెంపుదల మొత్తం" కాలము క్రింద తెలిపిన మొత్తం గుణింపులతో బిడ్డర్లు వారి ఆఫర్లను పెంచుకోవచ్చును. ఒక వేళ ఇ-వేలం ముగింపు సమయములోని ఆఖరి 5 నిమిషములలో బిడ్డు వేసినచో అట్టి ముగింపు సమయమును ఆటోమెటిక్‌గా తదుపరి 5 నిమిషాలకు పొడిగించబడును. బిడ్డర్లు ఇ-వేలం ప్రాసెస్ ముగింపు సమయములో అత్యధిక బిడ్డు మొత్తం (రిజర్వు ధరకు తగ్గకుండా) దాఖలు చేసిన వారిని విజేత బిడ్డరుగా ప్రకటించబడును మరియు అట్టి సమాచారమును **నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**/సెక్యూర్డ్ క్రెడిటార్ ఆమోదమునకు లోబడి ఎలక్ట్రానిక్ విధానము ద్వారా తెలియజేయబడును.
8. విజేత బిడ్డరు యొక్క ధరావత్తు సొమ్ము (ఇఎండి) అమ్మకం ముగిసిన తరువాత నిలిపివేయబడును మరియు విజేత కాని బిడ్డర్లకు ధరావత్తును తిరిగి చెల్లించబడును.
9. అమ్మకం ఖరారు/అమ్మకపు సర్టిఫికెట్‌ను కొనుగోలుదారు(లు)/దరఖాస్తుదారు(లు)ల పేరుపై మాత్రమే జారీ చేయబడును మరియు ఏ ఇతర వ్యక్తి పేరు (లు)లపై జారీ చేయబడదు.

**ప్రదేశం: 28 మే, 2026**
**తేది: వరంగల్, ఏపి/టిఎల్**

**నార్తర్న్ ఎఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ తరపున**
**అధీకృత అధికారి**

## వేగంగా ధాన్యం అన్లోడింగ్ పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశం

మెదక్ జిల్లా, కొల్చారం, మే 28 (సాక్ష్యం న్యూస్):
రైతులు తీసుకొస్తున్న వరి ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ గోడౌన్ నిర్వాహకులను ఆదేశించారు. గురువారం కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో ఏర్పాటు చేసిన గోడౌన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వరి ధాన్యం కొనుగోలు, నిల్వ కోసం సిద్ధం





చేసిన గిడ్డంగిని పరిశీలించి అక్కడి నిల్వ సామర్థ్యం, అందుబాటులో ఉన్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సేకరించిన వరి ధాన్యాన్ని ఈ గిడ్డంగిలో నిల్వ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ధాన్యం అన్లోడింగ్ ఆలస్యం కాకుండా లారీలు, లేబర్ సిబ్బందిని తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. హమాలీలను షిఫ్ట్‌ల వారీగా పని చేయిస్తూ అన్లోడింగ్ ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, గోడౌన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామారావు సాక్షిగా ఎర్రగొండపాలెంలో టీడీపీ అంతర్మథనం..?

- సైకిల్‌కు గాలి పోతోంది,గమనించండి మహాప్రభూ..!
- అవినీతి చిట్టా చంద్రబాబు టేబుల్ పై ఉందన్న జిలానీ..?
- నిజమైన కార్యకర్తలకు అన్యాయం అంటూ చేకూరి ఆవేదన..!
- త్రిసభ్య కమిటీ పై పోతిరెడ్డి సంకేతం..?

మార్కాపురం జిల్లా బ్యూరో, సాక్ష్యం:
ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఎర్రగొండపాలెంలో టీడీపీ అంతర్గత కుదుపులకు వేదికగా మారాయి.జిల్లా పరిషత్ వైస్ చైర్మన్,పశ్చిమ ప్రకాశం జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ మన్నె రవీంద్ర నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నిజమైన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మూకుమ్మడిగా తరలివచ్చి స్వర్గీయ





నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహానికి గజమాల వేసి ఘన నివాళులర్పించారు.స్థానిక ఉదయ్ రవీంద్ర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రాంగణం నుండి వై జంక్షన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మన్నె రవీంద్ర మాట్లాడుతూ "రామారావు సాక్షిగా చెబుతున్నా.ఎర్రగొండపాలెంకు మంచి రోజులు రావాలి.పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా నిజమైన కార్యకర్తకు న్యాయం జరగడం లేదు.ప్రతి పనికి ఓ రేటు కట్టి కొందరు పార్టీని అడ్డుపెట్టుకొని సొమ్ము చేసుకుంటున్నారు అని తీవ్రంగా విమర్శించారు.అనంతరం ముస్లిం మైనార్టీ సీనియర్ తెదేపా నాయకులు షేక్ జిలానీ మాట్లాడుతూ ఎర్రగొండపాలెం అవినీతి చిట్టా మొత్తం పక్కా ఆధారాలతో సహా డైనమిక్ లీడర్,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టేబుల్ పై ఉంది.అధిష్ఠానం వెంటనే స్పందించాలి అని డిమాండ్ చేశారు. తదుపరి మాజీ ఏఎంసీ చైర్మన్ చేకూరి ఆంజనేయులు చౌదరి మాట్లాడుతూ తన ఆవేదన వ్యక్తం చేస్తూ గడిచిన రెండేళ్లుగా పార్టీ కోసం కష్టపడ్డ నిజమైన తెదేపా కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. పదవులు,పనులు కొందరికే పరిమితం అయ్యాయి అని వాపోయారు.చివరగా తెలుగుదేశం పార్టీ రైతు సంక్షేమ సంఘం జిల్లా నాయకులు పోతిరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేస్తూ అతి త్వరలోనే ఎర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీలోని నిజమైన కార్యకర్తలకు శుభవార్త వింటారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే నియోజకవర్గంలో త్రిసభ్య కమిటీ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది అని సూచనప్రాయంగా తెలిపారు.ఈ పరిణామాల నేపథ్యంలో నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్లు అధిష్ఠానానికి బహిరంగ విజ్ఞప్తి చేస్తున్నారు. యర్రగొండపాలెంలో సైకిల్‌కు గాలి పోతోంది. గమనించండి మహాప్రభూ..అంటూ చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాలని కార్యకర్తలు కోరుతున్నారు.పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన వారిని గుర్తించి,అవినీతికి పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని,లేదంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో నష్టం తప్పదని హెచ్చరిస్తున్నారు.
ఎన్టీఆర్ విగ్రహం సాక్షిగా జరిగిన ఈ కార్యక్రమం నియోజకవర్గ టీడీపీలో తీవ్ర చర్చకు దారితీసింది.అధిష్ఠానం ఎలా స్పందిస్తుందో అని కార్యకర్తలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఐదు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అంటే పేదలకు భరోసా.. రైతుకు నేస్తం

**ఎన్టీఆర్‌కు భారతరత్న పురస్కారం ఇవ్వాలి**

**యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన మహోన్నతుడు**

**మహానాడు తీర్మానంలో చంద్రబాబు డిమాండ్**

అమరావతి,మే 28 :
మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు తెలుగుజాతి సెంటిమెంట్ అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని అడుగుతానని పేర్కొన్నారు. గురువారం రెండోరోజు మంగళగిరిలో జరుగుతున్న మహానాడు వేడుకలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, టీడీపీ సీనియర్ నేతలు, మంత్రులు నివాళులు అర్పించారు. 1,875 క్లస్టర్ల నుంచి మహానాడుకు టీడీపీ నేతలు, శ్రేణులు భారీగా హాజరయ్యారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని మహానాడులో ఆయనకు నివాళి అర్పించే తీర్మానంపై సీఎం ప్రసంగించారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మహానాడులో ప్రతిపాదించారు. దేశ అత్యున్నత పౌర పురస్కారంతో ఎన్టీఆర్‌ను సత్కరించాలని సీఎం చంద్రబాబు కోరారు. ని చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ పాలన రైతులకు అండ, మహిళలకు భరోసా, కార్మికులకు అభయం.. యువతకు దిక్సూచి అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1983లో రాజకీయాల్లో యువతకు ఎన్టీఆర్ అవకాశాలు కల్పించారని ప్రస్తావించారు. మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని.. భవిష్యత్తులో సమర్థ



నాయకత్వం ఉండేలా భవిష్యత్తు కార్యాచరణ చేపడుతున్నామని అన్నారు. నిన్నటి మహానాడులో జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు లోకేశ్ ప్రతిపాదించిన 33 శాతం రిజర్వేషన్‌ను మనమే ప్రారంభిద్దామని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్లను మహిళలకు కల్పించాలని కేంద్రాన్ని మరోమారు కోరదామని అన్నారు. తెలుగు వెలుగుగా నిలిచిన స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలనేది మన అందరి డిమాండ్ అని చెప్పారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోయారని ఉద్ఘాటించారు. సామాన్యుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. ప్రజల మనస్సుల్లో చిరస్మరణీయ స్థానం సంపాదించారన్నారు. తెలుగు ప్రజల ఐక్యత కోసం పనిచేసిన మహోన్నత నేత ఎన్టీఆర్ అని ఉద్ఘాటించారు. భారత రాజకీయ చరిత్రలో ఆయన సేవలు విశిష్టం, అపూర్వమని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజల మనోభావాలను గుర్తించి ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మహానాడు ఏకగ్రీవంగా తీర్మానిస్తోందని తెలిపారు. ఇది మనందరి ఆకాంక్ష, ప్రతీ తెలుగువారి కోరిక అని చెప్పారు. దేశరాజకీయాల్లో పెనుమార్పులకు నాంది పలికిన మహోన్నత నాయకుడికి భారతరత్న ఇవ్వాలని కేంద్రప్రభుత్వాన్ని సీఎం చంద్రబాబు కోరారు.ఎన్టీఆర్ అంటే అన్నివర్గాలు ప్రేమించే నాయకుడని ప్రశంసించారు. సాధారణ ఉద్యోగిగా మొదలై, సినిమా స్టార్‌గా ఎదిగి, ప్రజల కోసం పార్టీ పెట్టి సీఎంగా ఎదగడం ఎన్టీఆర్‌కే సాధ్యమని కీర్తించారు. ఆత్మగౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని ఎన్టీఆర్ ఎప్పుడూ వీడలేదని తెలిపారు. 'సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు' అనేదే ఎన్టీఆర్ సిద్ధాంతమని పేర్కొన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ శాశ్వతంగా నిలిచిపోతారని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ జయంతి తెలుగువారందరికీ పండుగ రోజు అని తెలిపారు. సాధారణ ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించి సినీ జీవితంతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ఎదిగారని ప్రశంసించారు. ఎన్టీఆర్ మళ్లీ పుడితే తప్ప ఆయన క్రమశిక్షణ, ఆయన ఖ్యాతి మరెవరికీ సాధ్యం కాదని అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆత్మగౌరవం కోసమే జీవించారని తెలిపారు. రైతుబిడ్డ నుంచి సినిమాల్లో శ్రీరామ, శ్రీకృష్ణ పాత్రల వరకూ, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఆయన చరిత్ర సృష్టించారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ పేరు తలుచుకుంటేనే పట్టుదల, ఆత్మవిశ్వాసం వస్తుందని చెప్పారు. ఆయన పేరు తలచుకుని సంకల్పం చేస్తే చాలు దానికి తిరుగు ఉండదన్నారు. దేశ రాజకీయాల్లో ఆయన లాంటి నాయకుడు మరొకరు లేరని.. ఆయన మొదట సబ్‌రిజిస్ట్రార్‌గా ఉద్యోగంలో చేరారని ప్రస్తావించారు. నీతి నిజాయితీతో ఆయన సినిమాల్లోకి వచ్చారని.. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారని వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం దేశ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించిందని.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో ముఖ్యపాత్ర పోషించిందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## యర్రగొండపాలెంలో రెండో రోజూ హోరెత్తిన డిజిటల్ మహానాడు

**క్లస్టర్ల వారీగా కదంతొక్కిన టీడీపీ శ్రేణులు**

**ఎరిక్షన్ బాబు,బ్రహ్మం చౌదరి ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి**

**బోయలపల్లిలో క్లస్టర్-03 సభ విజయవంతం**

**ముస్లిం నేతలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎరిక్షన్ బాబు**

మార్కాపురం జిల్లా బ్యూరో, సాక్ష్యం:
యర్రగొండపాలెం నియోజకవర్గంలో డిజిటల్ మహానాడు వేడుకలు రెండో రోజు మరింత అట్టహాసంగా కొనసాగాయి.నియోజకవర్గ



టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,కమ్మ కార్పొరేషన్ చైర్మన్,నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి రెండు క్లస్టర్లలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొని కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపారు.

క్లస్టర్-02 : ఎన్టీఆర్‌కు నివాళి,చంద్రబాబు ప్రసంగం..
యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్లస్టర్-02 డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది.ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాన్ని కార్యకర్తలు, నాయకులు ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్,యూనిట్, బూత్ ఇన్చార్జులు,కుటుంబ సాధికారిత సమితి సభ్యులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్లస్టర్-03 : బోయలపల్లిలో వర్చువల్ మహానాడు:
యర్రగొండపాలెం మండలం బోయలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్లస్టర్-03లో రెండో రోజు వర్చువల్ మహానాడు ఉత్సాహంగా జరిగింది. టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రసంగాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలు ఎల్ ఈడీ స్క్రీన్‌లో వీక్షించి స్ఫూర్తి పొందారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ ,పార్లమెంట్ అధికార ప్రతినిధి పాలడుగు వెంకట కోటయ్య కొక వెంకట సుబ్బయ్య గారు,క్లస్టర్ కో-కన్వీనర్ తోట ఆనంద్ ,యూనిట్ ఇన్చార్జి కందుల నారాయణరెడ్డి,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం నేతలకు బక్రీద్ శుభాకాంక్షలు..
అనంతరం యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ



కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు నియోజకవర్గ టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ షేక్ ఇస్మాయిల్,మౌలానా హిదాయతుల్లాలకు మరియు మిగిలిన ముస్లింలకు ఇంచార్జీ ఎరిక్షన్ బాబు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మతసామరస్యానికి టీడీపీ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.
రెండు క్లస్టర్లలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమాలు విజయవంతం కావడంతో నియోజకవర్గ టీడీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.చంద్రబాబు విజన్, సాంకేతికతతో పార్టీని బలోపేతం చేసే విధానం కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తోందని నాయకులు తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

విజయవాడ,మే28 : మాజీ సీఎం నందమూరి తారక రామారావు 103వ జయంతిని గొల్లపూడిలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని నివాళులు అర్పించారు. ఎన్టీఆర్‌కు పూలమాలవేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దేవినేని ఉమ మాట్లాడారు. ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అని కీర్తించారు. రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసి రాజకీయ రంగంలో ధ్రువతారగా వెలిగారని ప్రశంసించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారందరికీ 'ఆత్మగౌరవాన్ని' పరిచయం చేసిన ధీరుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని వ్యాఖ్యానించారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడని ఉద్ఘాటించారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయకత్వంలో పార్టీని కాపాడి.. 44 ఏళ్లుగా బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని దేవినేని ఉమ వ్యాఖ్యానించారు. 1994లో ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ ఘన విజయం సాధించడంలో చంద్రబాబు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. 'మీకోసం వస్తున్నా' పాదయాత్రతో చంద్రబాబు ప్రజల్లోకి వెళ్లి 2014లో టీడీపీని అధికారంలోకి తీసుకువచ్చారని ప్రస్తావించారు. అసత్య ప్రచారాలతో వచ్చిన వైసీపీని ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని విమర్శించారు. గుడివాడ వైసీపీ నేతలు ఇప్పటికీ అడ్డూ అదుపూ లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మహిళలను అవమానించిన, దుర్భాషలాడిన వైసీపీ నేతలకు ప్రజలే గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతోందని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వం 23 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చి.. 23 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తోందని దేవినేని ఉమ తెలిపారు. ఎన్టీఆర్ ఆత్మగౌరవ నినాదాన్ని, చంద్రబాబు ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు జాతికి చాటారని వెల్లడించారు. యువగళం ద్వారా లోకేశ్ మూడోతరం నాయకత్వాన్ని నిరూపించుకుని పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారని చెప్పారు. నందమూరి బాలకృష్ణ హిందూపురంలో అభివృద్ధి పనులు, బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా మరిన్ని సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు.

# ఆఖరి గింజ వరకు కొనుగోలు చేస్తాం

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (సాక్ష్యం)మే 28 :
ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రైతుల వద్ద నుండి ఆఖరి గింజ వరకు వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మండలం బావురావుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి. ప్రతినిధి రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. చెన్నూర్, కోటపల్లి ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తున్నందున జూన్ 15వ తేదీ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. 2022-23 లో 1 లక్ష 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈసారి ఇప్పటివరకు 1 లక్ష 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, జూన్ 6వ తేదీ వరకు 30 వేల నుండి 40 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని, మొత్తంగా దాదాపు 1 లక్ష 60 వేల మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలిపారు. హమాలీల సమస్యను అధిగమించేందుకు



స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడడం జరిగిందని, ఇసుక లారీలను ధాన్యం రవాణాకు మళ్ళించడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు.
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చెన్నూర్ మండలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ మండలంలో వచ్చే 3 రోజులలో ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి, కరీంనగర్ లలో హమాలీలతో కలిపి 2 గోదాములను ఇచ్చారని, అకాల వర్షాల నేపథ్యంలో రైతులకు నష్టం కలగకుండా ధాన్యం నిల్వ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని జైపూర్ మండలంలో గల సుముఖ గోదాములోనికి చెన్నూర్ నుండి వచ్చే ధాన్యాన్ని అనుమతించడం జరుగుతుందని తెలిపారు.
చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 70 శాతం ధాన్యం ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, చెన్నూర్, కోటపల్లి మండలాలకు సంబంధించి ధాన్యం ప్రక్రియను 15 రోజులలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.
వచ్చే నెల 7వ తేదీ నుండి వర్షాలు వచ్చే అవకాశం ఉందని, ఈలోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంటను కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ చెన్నూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సహకార ధోరణితో పరిష్కరించుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

నమూనాగా నిలవాలని చెప్పారు. కెన్–బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం.. ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 'స్వచ్ఛభారత్ మిషన్– అర్బన్ 2.0'ను కూడా సమీక్షించారు. నగరాల్లో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్ల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరాన్ని చాటిచెప్పారు. కాల్వల వెంబడి, కాల్వలపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఘన వ్యర్థాల నిర్వహణకు సంబంధించిన మౌలిక సదుపాయాలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ప్రధాని మోదీ కెన్ – బెట్వా నదుల అనుసంధాన ప్రాజెక్టు సహా ఆయా రాష్ట్రాల్లో రూ.30 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యం, ఖర్చుల పెరుగుదలకు దారితీయడమే కాకుండా, పౌరులకు అవసరమైన సౌకర్యాలను సకాలంలో అందకుండా చేస్తుందని మోదీ వ్యాఖ్యానించారు. నీటి భద్రత కోసం నదుల అనుసంధానం, జల సంరక్షణ, భూగర్భ జలాల పునరుజ్జీవం వంటి అంశాల్లో అవకాశాలను గుర్తించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ – అర్బన్ 2.0ను కూడా సమీక్షించారు. ఆయా నగరాల్లో రూఫ్ టాప్ సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు మార్గాలను అన్వేషించాలని అన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత చురుకుగా పనిచేయాలని ప్రధాని మోదీ సూచించారు.

## ఉక్రెయిన్‌తో ఎడతెగని రష్యా యుద్ధం

**భారీగా సైనిక సంపదను కోల్పోయిన రష్యా**

**5లక్షల మంది సైన్యం మరణించినట్లు వార్తలు**

మాస్కో,మే28(సాక్ష్యం): రష్యా–ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లుగా కొనసాగుతోన్న యుద్ధం ఎప్పటికి ముగుస్తుందో తెలియని పరిస్థితి. ఈ నేపథ్యంలో కొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2022 నుంచి జరుగుతోన్న ఈ ఘర్షణల్లో రష్యాకు సైనిక పరంగా భారీ నష్టం వాటిల్లినట్లు కనిపిస్తోంది. ఈ పోరులో 5 లక్షల మంది మాస్కో సైనికులు ప్రాణాలు కోల్పోయారని బ్రిటన్ నిఘా వర్గాలు అంచనావేశాయి. మరోవైపు, యుద్ధం ప్రారంభమైన దగ్గరినుంచి తాము 55వేలమంది సైనికులను కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ఫిబ్రవరిలో వెల్లడించారు. ఇరువైపులా ప్రాణనష్టం భారీగానే ఉన్నా.. రెండు దేశాలు వాస్తవ లెక్కలను వెల్లడించట్లేదనే ఆరోపణలున్నాయి. గత నాలుగేళ్లుగా డాన్‌బాస్ ప్రాంతంలోని ఉక్రెయిన్ స్థావరాలపై దాడుల కోసం రష్యా తన సైనికులను దశలవారీగా మోహరించింది. కొత్తగా చేరిన సైనికులు, జైళ్ల నుంచి నియమించుకున్నవారు ఈ ఘర్షణల్లో పాల్గొన్నారు. వారికి సరైన శిక్షణ లేకపోవడం.. యుద్ధరంగంలో భారీగా ప్రాణనష్టానికి దారితీస్తున్నట్లు కనిపిస్తోంది. మరోవైపు, అమెరికా, దాని మిత్రదేశాలు సరఫరా చేసే క్షిపణి వ్యవస్థలు, ఫిరంగి, అధునాతన డ్రోన్లను ఉక్రెయిన్ ఉపయోగిస్తోంది. కమాండ్ పోస్టులు, సైనిక సమూహాలు లక్ష్యంగా జెలెన్‌స్కీ సైన్యం దాడులు చేస్తోంది. దాంతో ఈ నష్టం మరింత పెరిగిందనే అంచనాలున్నాయి. ఈ దాడులను ఎదుర్కొనేలా రష్యా సుశిక్షితులైన సైనికులను నియమించుకోలేక పోతుందని, విధుల్లో ఉన్నవారిని కాపాడుకునేలా ఎలాంటి రక్షణకవచాలను సమీకరించలేకపోతుందని యూకే నిఘా వర్గాలు అంచనా వేశాయి. ఈ కారణాలే రష్యాను దెబ్బతీస్తున్నట్లు విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే.. ఆర్మీలో యువతను చేర్చుకునేందుకు రష్యా ప్రభుత్వం వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ప్రకటిస్తోంది. ఇందులో భాగంగా రక్షణశాఖతో ఒప్పందం కుదుర్చుకునే వారికి, వారి కుటుంబాలకు ఉండే రుణాల్లో 10 మిలియన్ రూబుల్స్ (సుమారు రూ.1.33కోట్లు) వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. కొత్తగా సైన్యంలో చేరాలనుకునే వారు కనీసం ఏడాది పాటు కొనసాగుతానని హామీ ఇవ్వాల్సి ఉంటుందని, ఇందుకు సంబంధించిన నిర్ణయంపై అధ్యక్షుడు పుతిన్ సంతకం చేసినట్లు వార్తలు వచ్చాయి.

## జడ్చర్ల వద్ద అర్ధరాత్రి రెండు బస్సుల ఢీ

ప్రమాదంలో ఒకరు మృతి: 14మందికి గాయాలు

మహబూబ్‌నగర్,మే28(సాక్ష్యం): మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల సమీపంలో 44వ జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న ఓ ప్రైవేట్ బస్సును.. బెంగళూరు వైపు వెళ్తున్న మరో ట్రావెల్స్ బస్సు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో 14 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన వ్యక్తిని తిరుపతి రిటైర్డ్ డీఎస్పీ సాంబశివారెడ్డి కుమారుడు అశోక్ రెడ్డిగా గుర్తించారు. అశోక్‌రెడ్డి మృతి వార్తతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ ప్రమాదానికి అధిక వేగం, డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రమాదం కారణంగా కాసేపు జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా, పోలీసులు వాహనాలను మళ్లించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఇటీవల జాతీయ రహదారులపై వరుసగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు ప్రయాణికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా అర్ధరాత్రి సమయంలో డ్రైవర్లు అలసట, అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ఇలాంటి ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రయాణ భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## త్రిభాషా సూత్రంపై సుప్రీంకోర్టులో పిటిషన్



మొదటిపేజీ తరువాయి..

ఈ నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గీ, కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. భాష అనేది ఛాయిస్ అని, దీనిని బలవంతంగా రుద్దలేమని కపిల్ సిబాల్ అన్నారు.

ఈ వ్యవహారంలో మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను జులై రెండోవారానికి వాయిదా వేసింది. త్రిభాషా విధానాన్ని అమలు చేయడానికి సీబీఎస్ఈ లాజిస్టికల్ సంసిద్ధతపై నివేదిక సమర్పించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్యా భాటీని ఆదేశించింది. మరోవైపు, ఎనిమిదో తరగతి ఎన్సీఈఆర్టీ పుస్తకంలో న్యాయవ్యవస్థను కించపరిచేలా అంశాన్ని చేర్చడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2026–27 విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి విద్యార్థులు రెండు జాతీయ భాషలతో పాటు మొత్తం మూడు భాషలు తప్పనిసరిగా నేర్చుకోవాలని సీబీఎస్ఈ పేర్కొంది. విదేశీ భాషను చదవాలనుకునే విద్యార్థులు తృతీయ భాషగా దానిని ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది.

## చర్చలు విఫలమైతే వెనక్కి తగ్గబోం

మొదటిపేజీ తరువాయి..

డొనాల్డ్ ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చర్చలు విఫలమైతే తాము వెనక్కి తగ్గబోమని, అవసరమైతే రక్షణ మంత్రిని రంగంలోకి దించి పని పూర్తిచేస్తామంటూ హెచ్చరించారు. అమెరికాలో మధ్యంతర ఎన్నికలు ఉన్నాయని ఇరాన్ భావిస్తోందని, కానీ తాను ఎన్నికలను పట్టించుకోనని ట్రంప్ వ్యాఖ్యానించారు. "ఇరాన్ అణ్వాయుధాలు సంపాదించకూడదు. అది కేవలం అమెరికా కోసమే కాదు. ప్రపంచ భద్రత కోసం చేస్తున్న పని అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్ నాయకత్వం అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని, కానీ ఇప్పటివరకు సరైన పురోగతి కనిపించలేదన్నారు. "ఇప్పటివరకు మేము సంతృప్తిగా లేం. కానీ చివరికి అవుతాం" అని ఆయన వ్యాఖ్యానించారు. హర్మూజ్ జలసంధిపై కూడా ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రాంతం అంతర్జాతీయ జలమార్గమని, దీనిని ఏ దేశం నియంత్రించలేదని అన్నారు. "హర్మూజ్ అందరికీ తెరిచి ఉంటుంది. మేము పర్యవేక్షిస్తాం కానీ దానిపై ఎవరికీ పూర్తి నియంత్రణ ఉండదు" అని తెలిపారు. ఇదే అంశం ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో భాగమని వెల్లడించారు. అంతేకాదు ఒమన్‌కు కూడా ట్రంప్ హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ చర్చల్లో ఒమన్ జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. "ప్రపంచంలోని మిగతా దేశాల్లాగే ఒమన్ కూడా ప్రవర్తించాలి. లేకపోతే మేం చర్యలు తీసుకోవాల్సి వస్తుంది" అని ఘాటుగా స్పందించారు. ఇదిలా ఉంటే, ఇరాన్ ప్రభుత్వ మీడియా ఓ సంచలన కథనాన్ని ప్రసారం చేసింది. అమెరికా, ఇరాన్ మధ్య తాత్కాలిక అవగాహన ఒప్పందం కుదిరిందని, యుద్ధ పరిస్థితులను తగ్గించే దిశగా రెండు దేశాలు ముందడుగు వేసాయని పేర్కొంది.

ఈ ఒప్పందం ప్రకారం అమెరికా తన నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయాలని, గల్ఫ్ ప్రాంతం నుంచి సైనిక బలగాలను వెనక్కి తీసుకోవాలని కథనంలో పేర్కొన్నారు. అలాగే హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకల రాకపోకలు 30 రోజుల్లో సాధారణ స్థితికి చేరుకుంటాయని ఇరాన్ మీడియా వెల్లడించింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకల పర్యవేక్షణను ఇరాన్, ఒమన్ సమన్వయంతో నిర్వహిస్తాయని కూడా పేర్కొంది. అయితే ఈ వార్తలను అమెరికా వైట్ హౌస్ పూర్తిగా ఖండించింది. "ఇరాన్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్న మీడియా ప్రచారం చేస్తున్న కథనాలు పూర్తిగా అబద్ధాలు. వారు విడుదల చేశామంటున్న అవగాహన ఒప్పందం పూర్తిగా కల్పితం అని వైట్ హౌస్ ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఇరాన్ మీడియా కథనాలను ఎవరూ నమ్మవద్దని స్పష్టం చేసింది. మరోవైపు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఈ అంశంపై స్పందించారు. అమెరికా ఇప్పటికీ దౌత్య మార్గానికే ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. "దౌత్య చర్చలే ఎప్పుడూ మొదటి ఎంపిక. ఒప్పందం కుదిరే అవకాశం ఉంటే మేము సిద్ధంగా ఉన్నాం" అని అన్నారు. ఇటీవల కొన్ని చర్చల్లో పురోగతి కనిపించిందని, రాబోయే గంటలు, రోజుల్లో పరిస్థితి మరింత స్పష్టమవుతుందని తెలిపారు. అయితే చర్చలు విఫలమైతే అమెరికాకు ఇతర ప్రత్యామ్నాయాలు కూడా ఉన్నాయని రూబియో హెచ్చరించారు. అమెరికా భద్రతా ప్రయోజనాల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అయినప్పటికీ యుద్ధం కంటే చర్చల ద్వారానే పరిష్కారం కోరుకుంటున్నామని చెప్పారు. ప్రస్తుతం హర్మూజ్ జలసంధి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అత్యంత కీలక మార్గంగా ఉంది. పర్షియన్ గల్ఫ్ నుంచి ప్రపంచ దేశాలకు వెళ్లే భారీ స్థాయి ముడి చమురు, సహజ వాయువు రవాణా ఈ మార్గం ద్వారానే జరుగుతోంది. దీంతో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగితే అంతర్జాతీయ చమురు ధరలపై తక్షణ ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇరాన్, అమెరికా మధ్య కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు పశ్చిమాసియాలో మరింత అస్థిరతకు దారితీసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవైపు చర్చలు, మరోవైపు సైనిక హెచ్చరికలు కొనసాగుతుండటంతో ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

### రానున్న ఐదేళ్లలో

## 200 ఇంటర్ సిటీ రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

వీటిని దేశవ్యాప్తంగా స్వల్ప దూర ప్రయాణాల కోసం వినియోగించనున్నట్లు రైల్వే మంత్రి తెలిపారు. కొత్తగా అందుబాటులోకి వచ్చే ఇంటర్ సిటీ రైళ్లు ఆటోమేటిక్ డోర్ క్లోజింగ్, మెరుగైన వెంటిలేషన్‌తో రూపొందుతాయి. ప్రతి రైలులో 20 కోచ్‌లు ఉంటాయి. వీటిలో సురక్షితమైన కోచ్ డిజైన్, ఆధునిక సౌకర్యాలు అమర్చుతాం. ఈ రైళ్లు గంటకు 130 కి.మీ వేగంతో ప్రయాణించేలా రూపొందిస్తాం. వీటిలో రీజనరేటివ్ బ్రేకింగ్ కూడా ఉంటుంది. రైలు బ్రేకులు వేసినప్పుడు అది విద్యుత్ జనరేటర్‌గా మారి, పునరుత్పత్తి అయిన విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌లోకి పంపే అధునాతన పరిజ్ఞానంతో తయారు చేస్తున్నాం అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.



## జూన్ 2ను ఆర్టీసీ విలీనం డేగా ప్రకటించాలి

### ఎంపిలను కలిసి విన్నవించిన జేఏసీ నేతలు

### ఆర్టీసీ విలీనంపై 1న ఇందిరాపార్క్ వద్ద దీక్ష

### తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రకటన

హైదరాబాద్,మే28(సాక్ష్యం): ఆర్టీసీ ఎన్నికల కంటే ముందుగానే జూన్ 2న విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రభుత్వం ప్రకటించాలని టీజీఎస్ ఆర్టీసీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ముఖ్యమంత్రి రాజకీయ ప్రధాన సలహాదారులు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి కి,



ఎంపీ రఘురామ్‌రెడ్డిని జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా శాఖ మంత్రి ఇటీవల ఆర్టీసీలో గుర్తింపు ఎన్నికలు జరిగిన తరువాతనే విలీనం పక్రియను ప్రారంభిస్తామని వెల్లడించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించడానికి ప్రభుత్వం తగిన నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎండీ మౌలానా, కో కన్వీనర్ కత్తుల యాదయ్య, కో కన్వీనర్లు సుద్దాల సురేష్, యాదగిరి, బాబు, బుద్ద విశాల్, రవికిరణ్ పాల్గొన్నారు.ఇదిలావుంటే ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్లుగా అపాయింటెడ్ డే ప్రకటించాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జూన్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద సామూహిక దీక్ష నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. యూనియన్ ఎన్నికలకు ముందుగా ఉద్యోగుల పక్రియ పూర్తి చేయాలని.. 2026 మే 1 నుంచి అపాయింటెడ్ డే ప్రకటించాలని టీజేఎంయూ నాయకులు డిమాండ్ చేశారు. అపాయింటెడ్ డే కంటే ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రకటించడంతో ఉద్యోగుల్లో అయోమయం నెలకొందని వారు అభిప్రాయపడ్డారు. జూన్ 1వ తేదీ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఇందిరాపార్క్ వద్ద దీక్ష నిర్వహించనున్నట్లు టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్రకార్యదర్శి హనుమంతు ముదిరాజ్ తెలిపారు. ప్రభుత్వంలో విలీనం కోరుకునే ఉద్యోగులంతా యూనియన్లకు అతీతంగా ఈ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షకు తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య కూడా మద్దతు ప్రకటించింది. యాజమాన్యం వద్ద పరిష్కారం కావాల్సిన 29 సమస్యలపై చర్చలు కొనసాగుతున్న సమయంలో ఎన్నికలకు వెళ్లడం వల్ల కార్మికులు నష్టపోతారని కార్మిక సమాఖ్య నాయకులు కె.రాజిరెడ్డి తెలిపారు. విలీనం అనంతరం యూనియన్లు కొనసాగితే ఎన్నికల అంశాన్ని పరిశీలించాలని పేర్కొన్నారు. విలీనానికి సంబంధించిన విధివిధానాలు రూపొందించే కమిటీలో ప్రతి యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. అపాయింటెడ్ డే ప్రకటించే వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు.

## ప్రతి పౌరుడికి సమగ్ర సంక్షేమ కార్డు..

మొదటిపేజీ తరువాయి..

ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలని సూచించారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ రామకృష్ణారావు, సీఎం స్పెషల్ సెక్రటరీ బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి తదితర ఉన్నతాధికారుల సమీక్షలో సీఎం ఈ విషయాన్ని ప్రత్యేకంగా చర్చించారు. సమగ్ర సంక్షేమ కార్డ్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకేచోట అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందన్నారు. నిజమైన అర్హులకు పథకాలు మరింత ఖచ్చితంగా చేరుతాయన్నారు. అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే



పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని సీఎం సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ ప్రభుత్వ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు.ఈ కార్డ్‌లో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, ఇన్సూరెన్స్ పథకాలు, ప్రభుత్వం తీసుకువస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానించాలన్నారు.

లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ ఉండాలని సీఎం సూచించారు ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డ్ తో లింక్ చేయాలని చెప్పారు. కేరళ నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్ట్‌లు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

### ప్రధాని కార్యాలయ పర్యవేక్షణలో నీట్ టెస్ట్

మొదటిపేజీ తరువాయి..

ఈ నేపథ్యంలో మరోసారి ఎలాంటి లోపాలు తలెత్తకుండా కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఈసారి రీటెస్ట్ పక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దిల్లీలోని తన నివాసంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీట్ రీటెస్ట్ (ఔఇఇ÷–జఉ స।బి।బబి)లో ఎలాంటి అవకతవకలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. తాజాగా జరిగిన సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఎన్టీఏ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, పీఎంఓ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పేపర్ తయారు చేయడం, ప్రింటింగ్, ట్రాన్స్‌పోర్టేషన్, పరీక్షా కేంద్రాలకు చేర్చడం వంటి ప్రతి పక్రియను ప్రధాన మంత్రి కార్యాలయం పర్యవేక్షించనుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ పరీక్షకు సంబంధించి ప్రతి అప్‌డేట్‌ను మోదీ తెలుసుకుంటున్నారని పేర్కొన్నాయి. ఈ రీటెస్ట్‌కు దేశవ్యాప్తంగా 23 లక్షల మంది హాజరుకానున్నారు.

## తెలంగాణకు చల్లని కబురు

### రెండురోజుల్లో రుతుపవనాల ఆగమనం

హైదరాబాద్,మే28(సాక్ష్యం): తీవ్రమైన ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ ఓ చల్లని కబురు అందించింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతూ రెండు రోజుల్లో రాష్ట్రంలోకి ప్రవేశించనున్నాయని వెల్లడించింది. ఈ రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడటమే కాకుండా, రాగల మూడు రోజుల పాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రుతుపవనాలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా విస్తరించడానికి ముందు రాబోయే రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది.

## త్యాగం మానవత్వానికి ప్రతీక బక్రీద్: జహంగీర్

**చిట్యాల మే 28 (సాక్ష్యం)**

త్యాగం మానవత్వానికి ప్రతీక బక్రీద్ అని రాష్ట్ర నాయకులు జహంగీర్ అన్నారు. బక్రీద్ పండుగను స్వగ్రామం చిన్నకాపర్తిలో ఘనంగా నిర్వహించారు. పలువురు జహంగీర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫాతిమా జహంగీర్ మాట్లాడుతూ ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానా ల సందేశాన్ని అందిస్తుందని అన్నారు. బక్రీద్ పవిత్ర పండుగ అని, బక్రీద్ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. ఈ



కార్యక్రమంలో పాకాల సత్తయ్య, మామిడి రాములు, మామిడి స్వామి, దద్దులు, మొహమ్మద్ షాహిద్, మొహమ్మద్, ఆసిఫ్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.





## బక్రీద్ సందర్భంగా ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, మే 28 ( సాక్ష్యం బ్యూరో )**

బక్రీద్ పండుగ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ దరావత్ జానకి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు మరియు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకుంటున్న చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ఈద్గా ప్రాంగణాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి జిల్లా ప్రజలకు, ముఖ్యంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగను సోదరభావంతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ బందోబస్తు



పరిశీలనలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అప్పయ్య, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ మోతిరాం, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేందర్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

### 50కిలోల బియ్యం అందుంచిన యూత్ సభ్యులు

**రాయపర్తి, మే 28(సాక్ష్యం):**

స్నేహం అంటే కష్టంలో తోడుండడం మా మిత్రుడు లేక పోయినా ఆ కుటుంబానికి మేమున్నాము అంటూ స్వామి వివేకానంద యూత్ సభ్యులు నిరూపించారు.



మూడు రోజుల క్రితం మృతి చెందిన మండల వెంకట రమణ కుటుంబాన్ని వివేకానంద యూత్ సభ్యులు పరామర్శించి వెంకటరమణ ఆత్మకి శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్, అధ్యక్షులు చెనబోయిన కుమార్, మాజీ అధ్యక్షులు చెనబోయిన మధు, క్యాషియర్ అందే వేంకటమల్లయ్య, కార్యవర్గ సభ్యులు దీగోజు బ్రహ్మాచారి, మోతే సతీష్, చెనబోయిన విజయ్, కొత్తపల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

**వర్ధన్నపేట, మే 28(సాక్ష్యం):**

హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ (ఈద్-ఉల్-అదా) పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఐనవోలు మండల కేంద్రంలో గల ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముస్లిం సోదరులు వారి పలు సమస్యల పైన ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగభావాన్ని పెంపొందించడమే బక్రీద్ పండుగ ముఖ్య సందేశమని అన్నారు . త్యాగబుద్ధి, నిజమైన భక్తి కలిగిన వారే దైవకృపకు పాత్రులవుతారని అయన తెలిపారు. నేటి ఆధునిక సమాజంలో సాటి మనిషిని ప్రేమించి, అవసరంలో ఉన్నవారికి సహాయం చేసే వారే నిజమైన దైవభక్తులుగా నిలుస్తారని అన్నారు. హజ్రత్ ఇబ్రహీం చూపిన త్యాగస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పరస్పర ప్రేమాభిమానాలతో, సహృదయంతో ముందుకు



సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రేమ త్యాగం సోదరభావానికి ప్రతీక బక్రీద్ సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు అల్లాను ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ మరోసారి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐనవోలు మండల పరిధిలోని ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు ముస్లిం మత పెద్దలు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగం, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక బక్రీద్

### – సుబేదారి, కేయూసి సిఐలు

**హనుమకొండ 28 మే (సాక్ష్యం)**

బక్రీద్ అంటే కేవలం పండుగ మాత్రమే కాదని త్యాగానికి, సహనానికి, పేదలను ఆదుకునే గుణానికి, సమానత్వానికి గుర్తు అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జరుపుకోవాల్సిన మానవతా పండుగ అని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ముస్లిమ్ సోదరులకు దుస్తులు పంపిణీ చేసిన అనంతరం కెయు సిఐ రవికుమార్ మాట్లాడుతూ మన ఐక్యతే మన బలం బక్రీద్ స్ఫూర్తితో హిందూ-ముస్లిం-క్రైస్తవులం అంతా కలిసి ఉండాలి అన్నారు . మన అన్ని మతాల వారు కలిసి ఉంటు అని పండుగలు కలిసి జరుపుకుంటూ మతసామరస్యాన్ని మానవత్వాన్ని నిలబెడుతూ మన ఐక్యతను కాపాడుకుందాం అని అన్నారు. సుబేదారి పోలీస్ స్టేషన్ సి.ఐ. ఎం. రంజిత్ కుమార్ ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగానికి, ప్రేమకు, సోదరభావానికి ప్రతీక అని, సమాజంలో శాంతి, సామరస్యం, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సభ్యులతో కలిసి





సుఖశాంతులతో జరుపుకోవాలని కోరారు. అలాగే పండుగ సందర్భంగా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించుకునేలా ప్రజల భద్రత కోసం వరంగల్ కమిషనరేట్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెయు, సుబేదారి పోలీస్ స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరాం రమేష్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

**వర్ధన్నపేట, మే 28(సాక్ష్యం):**

వర్ధన్నపేట పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ శ్రీరాం రమేష్ గుండెపోటుతో మరణించగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నేడు రమేష్ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ జర్నలిజం వృత్తిలో నిబద్ధతతో పనిచేసిన శ్రీరాం రమేష్ మరణం బాధాకరమని అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పాత్రికేయుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే గారి వెంట వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్



పాలకుర్తి సారంగపాణి, వైస్ చైర్మన్ నేతావాత్ శిభారాణి- రాజేందర్, కౌన్సిలర్లు, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ కొడగొని రాజేష్ ఖన్నా, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## రైతు సమస్యలను గాలికి వదిలేసి.. గాలిలో సంచరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..

### రైతు గోస యాత్ర కాదు..బీజేపీ పార్టీ ప్రచార యాత్ర..

### పంట వ్యర్థాలను కాల్చకూడదని విజ్ఞప్తి - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, మే 28 :** రైతు సమస్యలను గాలికి వదిలేసి-గాలిలో సంచరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. రైతు గోస యాత్ర కాదు-బీజేపీ పార్టీ ప్రచార యాత్ర. పంట వ్యర్థాలను కాల్చకూడదని విజ్ఞప్తి చేసిన ాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ. రాష్ట్రంలో రైతుల పరిస్థితి ఆగమాగం ఉంది. ప్రభుత్వ వైఫల్యాల మధ్య రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాక, ఎగుమతి అయిన ధాన్యం దిగుమతి రైతులు అరిగోస



పడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి గాలిలో తిరుగుతున్నాడు. ముఖ్యమంత్రి స్వయాన ఆయన నియోజకవర్గం లో కూడా రైతులు రోడ్డు ఎక్కి నిరసన తెలిపే అద్వాన పరిస్థితి ఏర్పడింది అంటే ఒక్కసారి ప్రజలు ఆలోచించాలి. రెండు మూడు రోజులో వర్షాలు పడే అవకాశం ఉంది అని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తనట్టు వ్యవహరిస్తుంది. వర్షాలు పడి ధాన్యం తడిచే పరిస్థితి ఏర్పడితే తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

**రైతు గోస యాత్ర కాదు- బిజెపి ప్రచార యాత్ర**

రైతు గోస - బీజేపీ భరోసా యాత్ర అని మొదలు పెట్టిన రాష్ట్ర బిజెపి నాయకత్వం మరీ వాళ్ళు రైతుల గోస చూడటానికి వచ్చినట్టు లేదు,బీజేపీ ప్రచారానికి వచ్చినట్టు హంగు ఆర్భాటాలు చేస్తున్నది. ఇకనైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత తో వ్యవహరించాలని సూచించారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**రాయపర్తి, మే 28(సాక్ష్యం):**

త్యాగానికి ప్రతీకగా నిలిచే ముస్లింల పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదిన వేడుకలు మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ పండుగ సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద ముస్లిం సోదలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండగ సమాజంలో సామరస్యాన్ని పెంపొందించాలని, శాంతిని నెలకొల్పాలని పలువురు వక్తలు కొనియాడారు. ఈ పండుగ



సమాజంలో శాంతి, సోదరభావం, కరుణను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు. బక్రీద్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి చేయూత

### 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి

### - ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి, మే28(సాక్ష్యం):**

రాయపర్తి మండలం మైలారం గ్రామంలో కోరం కేశవ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కేశవ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ తరపున ఆ కుటుంబనికి 100 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను పంపిణి చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన పరుపాటి యాదవ రెడ్డి, రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, వార్డ్ నెంబర్ లు పరుపాటి రవీందర్ రెడ్డి, తాటికాయల కేతమ్మ, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, మండల పార్టీ నాయకులు సంధి దేవేందర్ రెడ్డి, గుడెల్లి వెంకటయ్య, గబ్బేట కొమురయ్య, ఈదులకంటి సంపత్, ఈరెడ్డి చంద్రా రెడ్డి, సుధీర్ రాజు, గ్రామస్థులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పుష్కరాలకు విచ్చేసిన భక్తుల కోసం ఉచిత అన్నదానం

**(సాక్ష్యం) న్యూస్‌జయశంకర్- భూపాలపల్లి, మే 28 :** పుష్కరాలకు విచ్చేసిన భక్తుల కోసం దేవాలయం ఆధ్వర్యంలో అన్నదాన సత్రం వద్ద ఉచిత అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పుష్కర స్నానాల అనంతరం భక్తులు ఆహార సమస్యలు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రత్యేకంగా అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రతి రోజు భక్తులకు పరి శుభ్రమైన ఆహారాన్ని అందిస్తున్నారు. దేవస్థానం సిబ్బంది, వాలంటీర్లు సమన్వయంతో అన్నదానం కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదానంలో పరిశుభ్రత, నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలని దేవస్థానం ఈఓ మహేష్



సూచించారు. సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అన్ని విధాలుగా సౌకర్యాలు కల్పిస్తూ కాళేశ్వరం పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కాంతులతో కళకళలాడుతోంది.

## శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే

### ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం

**(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ - భూపాలపల్లి, మే 28 :** అంత్య సరస్వతి పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులతో కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా మాత్రం ఇదే తొలిసారి కావడం విశేషం. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ సరస్వతి అంత్య పుష్కరాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఘనంగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో మొదలుపెట్టింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రాదాయానికి కాళేశ్వరం త్రివేణి సంగమంలో శ్రీకారం చుట్టారు. కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల్లో పవిత్ర పుణ్య స్నానాలు చేసేందుకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తున్నారు. పుష్కర స్నానాలకు రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో



కిక్కిరిసిపోతోంది. వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ నదీ తీరం సరికొత్త శోభను సంతరించుకుంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె, సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు పూజలు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో కాళేశ్వరం అంతా ఆధ్యాత్మికత శోభ ఉట్టిపడుతోంది. నది తీరంలో పూర్వీకులను స్మరించుకుంటూ పితృ తర్పణాలు చేసేందుకు భక్తులు మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తుంటారు,

## ఏఐటియుసి యూనియన్‌లో చేరిన సింగరేణి టీపీఎస్ కాంట్రాక్ట్ క్యూ ఎల్ఎల్ శాంపులర్స్ కార్మికులు

### కొత్త పిట్ సెక్రటరీగా పిల్లి క్రాంతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీగా పాతూరి కమలాకర్ ఏకగ్రీవ ఎన్నిక



**(సాక్ష్యం) న్యూస్..జయశంకర్ - భూపాలపల్లి, మే 28 :** భూపాలపల్లి ఏరియా లోనీ కొమురయ్య భవనంలో బుధవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ కమిటీ సమావేశం ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జి. సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి కాంట్రాక్ట్ వర్కర్స్ ఇంచార్జ్ నూకల చంద్రమౌళి, క్వాలిటీ డిపార్ట్మెంట్ పిట్ సెక్రటరీ దారా పోచయ్య, అసిస్టెంట్ సెక్రటరీ కె. కార్తిక్, ఆర్గనైజర్ ఏ. కుమార్, కేటీకే 5 ఇంక్లైన్ పిట్ సెక్రటరీ రాజేందర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలోని టి పి ఎస్ కాంట్రాక్ట్ క్యూ ఎల్ ఎల్ విభాగంలో పనిచేస్తున్న శాంపులర్స్ కార్మికులు పెద్ద సంఖ్యలో ఏఐటియుసి యూనియన్‌లో చేరారు. వారికి నాయకులు ఎర్ర కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన పిట్ కమిటీ పిట్ సెక్రటరీ పిల్లి క్రాంతి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ పాతూరి కమలాకర్, ఎన్నుకున్నారు. వీరితోపాటు ఏఐటీసీ యూనియన్ లో చేరిన కార్మికులు బి. తిరుపతి, ఎన్. శ్రీకాంత్, ఈ. ప్రవీణ్, ఎస్.కె. అఫ్రిద్, పి. వంశీకృష్ణ, ఎస్. సాగర్, ఎస్. సంతోష్, కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక ఫీట్ సెక్రటరీ పిల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎల్లప్పుడూ పోరాడుతుందని కార్మికుల కోసం పోరాడే ఒకే ఒక యూనియన్ ఏఐటీయూసీ అన్నారు.

# ఆడబిడ్డల జీవితాలతో రాజకీయాలా..?

## – మైనర్ బాలికను బజార్లో నిలబెట్టి శునకానందం – మంత్రి సీతక్క ఫైర్



ఏటూరునాగారం, మే 28, (సాక్ష్యం) : రాజకీయంగా మా మీద పోరాడండి కానీ అమాయక మైనర్ బాలికలను రోడ్డు మీదకు ఈడ్చొద్దని, 14 ఏళ్ల ఆడబిడ్డ జీవితాన్ని గర్భం, అత్యాచారం అంటూ బజార్లో పెట్టడం మానవత్వానికే మచ్చ అంటూ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మంత్రి సీతక్క గత రెండు రోజులుగా ఒక మైనర్ బాలిక పై జరుగుతున్న దుష్ప్రచారం వెనుక రాజకీయ కక్ష, మహిళా వ్యతిరేక దుర్బుద్ధి, కుట్రపూరిత వ్యవహారం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా పనిచేసే సోషల్ మీడియా వర్గాలు, కొందరు మీడియా ప్రతినిధులు కలిసి ఒక మైనర్ బాలిక గర్భం దాల్చిందని, అత్యాచారం జరిగిందని అసత్య ప్రచారం చేశారని మంత్రి ఆరోపించారు. ఒక కాంగ్రెస్ నాయకురాలి కుమారుడి పేరును కూడా ఇందులోకి లాగి కావాలనే విష ప్రచారం చేశారని అన్నారు. ఇది ఎంతవరకు వాస్తవమో సమాజానికీ, చట్టానికీ చెప్పాలని ఎటువంటి ఆధారాలు లేకుండా ఒక మైనర్ బాలిక జీవితాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు అని స్పష్టం చేశారు. పోలీసులకు, చైల్డ్ హెల్ప్‌లైన్, చైల్డ్ ప్రొటెక్షన్ విభాగాలకు కూడా తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపారు. ఏటూరునాగారంలో ఒక మైనర్ బాలిక గర్భం దాల్చిందని, కాంగ్రెస్ నాయకురాలి కుమారుడే కారణమని ఫోన్‌లు చేశారు. కానీ అమ్మాయి కుటుంబం నుంచి గానీ, తల్లిదండ్రుల నుంచి గానీ ఎటువంటి ఫిర్యాదు లేదని అయినా కావాలనే విష ప్రచారం కొనసాగించారని అని మండిపడ్డారు. "ఒక మహిళా సర్పంచ్ కూడా ఇక్కడే ఉన్నారు రెండు మూడు రోజులుగా ఇంత ప్రచారం జరుగుతుంటే నిజానిజాలు తెలుసుకోవాలనే బాధ్యత ఎవరికీ లేదా..? మీడియాతో గుసగుసలు పెట్టుకునే బదులు కుటుంబంతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. ఎనిమిదో తరగతి చదివిన అమాయక బాలికపై 'ప్రెగ్నెంట్' అంటూ కథనాలు రాసి సంబరపడుతున్నవాళ్లను అడుగుతున్నా.. పత్రికా స్వేచ్ఛ అంటే ఆడబిడ్డల జీవితాలను రోడ్డుపై పడేయడమా..? మీ దుర్మార్గమైన లాబీయింగ్‌కు పత్రికా స్వేచ్ఛను అడ్డం పెట్టుకోవడం ఎంతవరకు కరెక్ట్..? అంటూ తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. కొంతమంది కాంగ్రెస్ నాయకులు సెటిల్‌మెంట్ చేశారని, పోలీసులు పట్టించుకోలేదని ప్రచారం చేశారని ఎవరైనా మా నాయకురాలిపై గానీ, ఆమె కుమారుడిపై గానీ కేసు పెట్టారా..? ఫిర్యాదు చేసారా..? నిజంగా తప్పు చేసి ఉంటే మేము ఎందుకు కాపాడతాం..? అని మంత్రి ప్రశ్నించారు. ఒక విలేకరి నాకు మెసేజ్ పెట్టాడు.. ఇలాంటి ప్రచారం జరుగుతోందని. వెంటనే సీఐకి సమాచారం ఇచ్చి ఎంక్వైరీ చేయమన్నాం. తప్పుడు ప్రచారం అయితే కేసులు పెడతామని కూడా చెప్పాం. అయినా కావాలనే తప్పుడు వార్తలు ప్రచారం చేశారని అని మండిపడ్డారు. ఈ ప్రచారంతో బాలిక కుటుంబం తీవ్ర మానసిక వేదనకు గురైందని మంత్రి తెలిపారు. ఆ అమ్మాయి ఇంటికి వెళ్లి కుటుంబంతో మాట్లాడానని 'మా బిడ్డ మూడు రోజులుగా ఇంట్లో ఏడుస్తోంది.. ఒక ఆడపిల్లకు సహజంగా జరిగే విషయాలను కూడా గర్భం అంటూ ప్రచారం చేస్తున్నారు.. మాకు న్యాయం చేయండి' అంటూ బాలిక తండ్రి వాపోయాడు అని మంత్రి వెల్లడించారు. "మా బిడ్డకు ఎలాంటి అన్యాయం జరగలేదు.. గర్భం లేదు.. ఎవరూ అగాయిత్యం చేయలేదు.. మాకు మా బిడ్డ మీద నమ్మకం ఉంది.. నిజంగా ఏదైనా జరిగి ఉంటే మేమే రోడ్డెక్కుతాం కదా అని తల్లిదండ్రులు చెబుతున్నారని మంత్రి చెప్పారు. అయినా ఎందుకు ఈ దుష్ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక పేద కుటుంబం నుంచి వచ్చిన మహిళా నాయకురాలు నిజాయితీగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక రాజకీయ కక్షతో ఇప్పుడు ఆమె కుటుంబాన్ని టార్గెట్ చేస్తున్నారు. రాజకీయంగా ఎదుర్కోలేక చివరకు మైనర్ బాలిక పేరును లాగడం దారుణం అని విమర్శించారు. హెల్ప్‌లైన్‌లో వచ్చిన సమాచారంతో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు స్పందించి బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించారని, ఆ పరీక్షల్లో ఎటువంటి గర్భం లేదని, ఎలాంటి అగాయిత్యం జరగలేదని స్పష్టమైన నివేదిక వచ్చిందని మంత్రి వెల్లడించారు. వైద్య పరీక్షలు పూర్తయ్యాయి.. గర్భం లేదని రిపోర్ట్ వచ్చింది. అయినా ఇంకా ప్రచారం ఆపట్లేదు అని మండిపడ్డారు. నిజంగా ఎవరి దగ్గరైనా ఆధారాలు ఉంటే వెంటనే సీఐకి ఇవ్వండి.. డీఎస్పీకి ఇవ్వండి.. ఎస్పీకి ఇవ్వండి. తప్పు చేసినవారు ఎవరైనా సరే వదిలిపెట్టం. కానీ ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేస్తే మాత్రం చట్టం ముందు నిలబెడతాం. ఏ సెక్షన్లు పడతాయో ఆ సెక్షన్ల కిందే కేసులు పెడతాం అని మంత్రి సీతక్క హెచ్చరించారు. తప్పుడు రాసినవాళ్లు బయట తిరుగుతున్నారు.. కానీ ఎలాంటి తప్పు చేయని బాలిక కుటుంబం మాత్రం భయంతో తలదించుకునే పరిస్థితి వచ్చింది. రేపు ఇదే పరిస్థితి మీ కుటుంబాలకు వస్తే భరించగలరా..?" అంటూ మంత్రి ప్రశ్నించారు. కొంతమంది దూర ప్రాంతాల్లో కూర్చొని సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తున్నారని, ఇక్కడికి వచ్చి నిజాలు మాట్లాడే ధైర్యం మాత్రం లేదన్నారు. ఒక మైనర్ బాలిక జీవితంతో శునకానందం పొందేలా వ్యవహరిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మేడారం జాతరపైనా విష ప్రచారం**

మేడారం జాతర అద్భుతంగా నిర్వహించబడిన తీరును ఓర్చుకోలేక కొందరు కావాలనే తప్పుడు వీడియోలు, అసత్య ప్రచారాలు చేశారని మంత్రి సీతక్క ఆరోపించారు. చిన్న చిన్న సంఘటనలను పెద్దదిగా చూపిస్తూ మహిళలపై దాడులు జరిగాయంటూ విష ప్రచారం నడిపించారని మండిపడ్డారు. ఒక దుకాణానికి సంబంధించిన చిన్న వివాదాన్ని వక్రీకరించి బయట ప్రాంతాల గ్యాంగులు వచ్చి మహిళలను ఎత్తుకెళ్లారంటూ సంచలన కథనాలు సృష్టించారని ఆరోపించారు. ఈ ఘటనలపై మహిళా కమిషన్, జాతీయ మహిళా కమిషన్ స్పందించి విచారణ జరిపిందని అనంతరం ఎటువంటి వాస్తవం లేదని తేలిందన్నారు. సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కూడా అది తప్పుడు ప్రచారమేనని నివేదిక ఇచ్చారని వెల్లడించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన ప్రతిపక్షాలు మహిళలు, మైనర్ బాలికల జీవితాలతో రాజకీయ ఆటలు ఆడుతున్నాయని విమర్శించారు. ఏవైనా ఆధారాలు ఉంటే బయటపెట్టాలి.. లేకపోతే తప్పుడు ప్రచారం ఆపాలి అని మంత్రి స్పష్టం చేశారు. చివరిగా ఏటూరునాగారం ప్రజలకు విజ్ఞప్తి చేసిన మంత్రి సీతక్క.. అమాయక బాలిక కుటుంబానికి అండగా నిలవాలని తప్పుడు ప్రచారాలతో కుటుంబాలను మానసికంగా చంపే వారిని సమాజం ప్రశ్నించాలన్నారు. రేపు మీ పిల్లలపై కూడా ఇలాంటి వార్తలు రాస్తే ఊరుకుంటారా..? అంటూ భావోద్వేగంగా ప్రశ్నించారు.

---

భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలోని

## ఈద్గాలో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



(సాక్ష్యం) న్యూస్ జయశంకర్ – భూపాలపల్లి, మే 28 : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా కేంద్ర, ఘనపూర్ మండలం లో ఈద్గాహ్‌లో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం సోదరుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. షాదీ ఖానాలు, ఈద్గాహ్‌ల అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ముస్లిం సోదర సోదరీమణులను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు





చండూరు. (సాక్ష్యం )మే 28

పట్టణంలోని గురువారం బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక ,అని ఆయన అన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరిని ఒకరు కలిసి శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమ్రుద్దీన్ ,కరెంట్ షరీఫ్,ఏజాస్,నిరంజన్ అలీ,జిన్నా,సాదక్,షజ్జు పాష ,ఉమర్, ఖలీల్, యూనస్,ముజ్జు,లతీఫ్ పాష, రహీం బాబా, హైమద్, జమీల్,షరీఫ్ , జన్ను,వహీద్ , అజీమ్, మాజిద్, ముస్తఫా, రఫీ, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళంలో మాజీ ముఖ్యమంత్రి పినరాయి

### విజయన ఇంటిపై ఈడి దాడులను ఖండించండి: సిపిఎం

పాలకుర్తి,మే28(సాక్ష్యం): కేరళ రాష్ట్రాన్ని అత్యంత పారదర్శకంగా నిజాయితీగా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పరిపాలించిన కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు పినరై విజయన్ అద్దెకుంటున్న ఇంటిపై కేంద్ర ప్రభుత్వం ఐటీ సోదాలు చేపించడం అత్యంత హేయమైనా చర్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.లి గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం పాలకుర్తి మండల కమిటీ అధ్వర్యంలో పినరాయి విజయన్ పై ఈడీ దాడుల నిరసిస్తూ ప్లే కార్డ్స్ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేరళ మాజీ సీఎం పీనరయ్ విజయన్ నివాసంపై ఈడి జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇది ఒక అగ్రసేని ప్రతిపక్ష నాయకుడి పై కేంద్ర ప్రభుత్వం జరిపిన కక్షిత మైన దాడి అని,కేంద్ర ప్రభుత్వం రాజకీయ సవాలను ఎదుర్కోలేకే ఇలాంటి కుయుక్తులు పన్నుతుందని,ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రతిపక్షాలపై కేంద్ర ప్రభుత్వం దాడులు తీవ్రతరం చేసిందని,కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకులపై నేరుగా దాడులు జరుగుతూ ఉండటం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిపక్షాలను ప్రశ్నించే మీడియాను సహించలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని,నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే సిపిఎం పై కక్ష ధోరణి మానుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,పినరాయ్ విజయన్ ఇంటిపై దాడులను ప్రజాసామికవాదులు, వామపక్ష ప్రజాతంత్ర వాదులు, ప్రజలు, మేధావులు,ఖండించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయకులు బచ్చు శ్రీలత, గడ్డి సమ్మయ్య, నక్క రమేష్, యాదనాల చిరంజీవి, చిట్యాల సంధ్యారాణి, సిఐటియు నాయకులు అంబటి సోమయ్య, దండు కృష్ణ, సమ్మయ్య, పరమేష్, మై బు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

---

తెలంగాణ ఉద్యమకారుల

## ఫోరం సదస్సును విజయవంతం చేయాలి

### ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల రవీందర్



(సాక్ష్యం) న్యూస్.. జయశంకర్ – భూపాలపల్లి, మే 28 : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో హైదరాబాదులో జరిగే కృతజ్ఞతా సదస్సును విజయవంతం చేయాలి. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ... తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 31న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కొరకు తెలంగాణ ప్రభుత్వం కే కేశవరావు అధ్యక్షులుగా , పొన్నం ప్రభాకర్ అద్దంకి దయాకర్ , కోదండరాం , మోతే శోభన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ సభ్యులుగా ఏర్పాటు చేసిన కమిటీకి జీవో నంబర్ 269 ద్వారా విస్తృతాధికారాలు కల్పించినందుకు కేకే కమిటీకి కృతజ్ఞతాపూర్వక సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు విధిగా హాజరై విజయవంతం చేయాలన్నారు.అలాగే కే కేశవరావు కమిటీ అతి త్వరగా ఉద్యమకారుల గుర్తింపును పూర్తి చేసి ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం





కోదాడ మే 28, (సాక్ష్యం)

కాపుగల్లు టూ గణపవరం గ్రామాల మధ్యలో అంతర్ గంగ వాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులను గణపవరం సర్పంచ్ స్నేహ దుర్గయ్య, మండల పార్టీ అధ్యక్షుడు వరప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహాయ సహకారాలతో సీఆర్ఆర్ నిధులు రూ. 1.50 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టినట్లు వివరించారు. ఈ బ్రిడ్జితో రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. గ్రామాభివృద్ధికి తీవ్రముగా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి బాగా సహకరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపుగల్లు ఉప సర్పంచ్ తొండపు సతీష్, గణపవరం దేవాలయ చైర్మన్ వరహాల రెడ్డి, ఇర్లా శ్రీనివాసరెడ్డి, చింతా సత్యనారాయణరెడ్డి, అమరబోయిన రవి, జాబిశెట్టి శ్రీనివాసరావు, కృష్ణయ్య, ఇ శ్రీనివాసరావు, గాయం కరుణాకర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి, ధనమూర్తి, లక్ష్మయ్య, కృష్ణయ్య, మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, గురవయ్య, నాగప్రసాద్, కరుణాకర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ కోటేశ్వరరావు, బండి చిన కోటయ్య, కాసాని శ్రీను, నాగేశ్వరరావు, కృష్ణయ్య, పి శ్రీను, బొర్రా మధు, యాదిరెడ్డి, ధనమూర్తి, లక్ష్మయ్య, ఎం శ్రీను, రవీందర్ రెడ్డి, కిట్టయ్య, గోపిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఉపేందర్ పాల్గొన్నారు.

## కోదాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



కోదాడ మే 28, (సాక్ష్యం)

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతిని గురువారం కోదాడ పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ముత్తినేని సైదేశ్వర రావు పార్టీ నాయకులతో కలిసి ఖమ్మం క్రాస్ రోడ్ లో మున్సిపాలిటీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఓరుగంటి ప్రభాకర్, మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్లపల్లి సురేష్, కోడె వాసు, భయ్యా నారాయణ, జనపనేని కృష్ణ,కొల్లు నరసయ్య, సాతులూరి గురవయ్య, బండ్లమూడి వెంకటేశ్వరరావు, గుండు నాగేశ్వరరావు, పిట్టల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## సాయి మందిరంలో విశేష పూజలు, అన్నదానం





కోదాడ మే 28, (సాక్ష్యం)

కోదాడ మండలంలోని నల్లబండగూడెం గ్రామంలో షిర్డీ సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం నిర్వహించారు. రెడ్లకుంట గ్రామ వాస్తవ్యులు యేన్నెబోయిన అనంతరావు జ్యోతి బాబా వారికి వెండి రుద్రాక్ష మాల బహూకరించారు. బుర్ర నరసింహారెడ్డి నిర్మల కూతురు అల్లుడు బిజ్జుల మహేశ్వర్ రెడ్డి -- భవితల సహకారంతో అన్నదానం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు, అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, అర్చకుడు సాయి శర్మ, గురవయ్య, సత్యనారాయణ, సూర్యనారాయణ, గోపి పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలించిన పీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

పాలకుర్తి మే28 (సాక్ష్యం):

పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర కళ్యాణ మండపంలో హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి దగ్గరుండి పరిశీలించారు. జాబ్ మేళాకు హాజరుకానున్న నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించేలా ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు నమోదు ప్రక్రియ, కంపెనీల స్టాల్స్, ఇంటర్వ్యూ హాల్స్, తాగునీరు, కూర్చునే సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.. ఈ మెగా జాబ్ మేళా ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.






## పరిస్థితులను అంచనా వేయకపోవడంతో
# భారీ మూల్యం

ఐపీఎల్ 2026 సీజన్‌లో లీగ్ దశ అంతా దూసుకెళ్లిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు.. ప్లేఆఫ్స్‌లో మాత్రం తీవ్ర నిరాశ కలిగించింది.
ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 47 పరుగుల తేడాతో ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. సీజన్ మొత్తం దూకుడైన ఆటతో టైటిల్ ఫేవరెట్‌గా గుర్తింపు పొందిన ఆరెంజ్ ఆర్మీ.. కీలక సమయంలో తడబడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. ముఖ్యంగా జట్టు తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు, బౌలింగ్ వైఫల్యం, టాప్ ఆర్డర్ కుప్పకూలడం ఈ ఓటమికి ప్రధాన కారణాలుగా కనిపించాయి.
ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ హై టెన్షన్ మ్యాచ్‌లో టాస్ గెలిచిన సన్‌రైజర్స్ కెప్టెన్ పాట్ కమిన్స్ ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే పిచ్ పరిస్థితులను సరిగా అంచనా వేయకపోవడం జట్టుకు భారీ మూల్యం చెల్లించాల్సి వచ్చింది. బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై రాజస్థాన్ బ్యాటర్లు హైదరాబాద్ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చెలాయించారు. ప్రత్యేకంగా 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ సంచలన ఇన్నింగ్స్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి హైదరాబాద్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. అతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. మరోవైపు ధృవ్ జురెల్ అర్ధశతకంతో జట్టుకు బలమైన మద్దతు ఇచ్చాడు. ఈ ఇద్దరి దూకుడు కారణంగా రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 243 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.
హైదరాబాద్ బౌలర్లు మ్యాచ్ మొత్తం లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయి పరుగులు ధారాళంగా సమర్పించుకున్నారు. కెప్టెన్ పాట్ కమిన్స్ నాలుగు ఓవర్లలో వికెట్ తీయకుండానే 64 పరుగులు ఇచ్చాడు. సాకిబ్ హుస్సేన్ కూడా భారీగా పరుగులు సమర్పించాడు. ప్రఫుల్ హింగే మూడు వికెట్లు తీసినప్పటికీ అతని ఎకానమీ జట్టుకు నష్టం కలిగించింది. కీలక సమయాల్లో బౌలర్లు ఒత్తిడి సృష్టించలేకపోవడంతో రాజస్థాన్ స్కోరు అదుపుతప్పింది. 244 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. రాజస్థాన్ పేసర్ జోఫ్రా ఆర్చర్ పవర్‌ప్లేలోనే హైదరాబాద్ టాప్ ఆర్డర్‌ను కుదేలు చేశాడు. అభిషేక్ శర్మ ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరగా, ట్రావిస్ హెడ్ కూడా త్వరగానే అవుటయ్యాడు. ఇషాన్ కిషన్ కొంతసేపు పోరాడినా పెద్ద ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. పవర్‌ప్లే ముగిసే సరికి 57 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోవడంతో హైదరాబాద్ పూర్తిగా ఒత్తిడిలో పడిపోయింది. తర్వాత మిడిల్ ఆర్డర్‌పై ఆశలు పెట్టుకున్న అభిమానులకు కూడా నిరాశే ఎదురైంది. హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, సలీల్ అరోరా కొంత పోరాటం చేసినప్పటికీ భారీ లక్ష్యాన్ని ఛేధించేందుకు అవసరమైన భాగస్వామ్యాలు నెలకొల్పలేకపోయారు. రాజస్థాన్ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ మ్యాచ్‌పై పట్టును మరింత బిగించారు. ఫలితంగా సన్‌రైజర్స్ 19.2 ఓవర్లలో 196 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఓటమితో సన్‌రైజర్స్ అభిమానుల్లో తీవ్ర నిరాశ నెలకొంది. సోషల్ మీడియాలో జట్టుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీగ్ దశలో అద్భుత ప్రదర్శన చేసిన జట్టు.. నాకౌట్ మ్యాచ్‌లో మాత్రం ఒత్తిడిని తట్టుకోలేకపోయిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. సరైన ప్రణాళిక లేకపోవడం, బౌలింగ్‌లో క్రమశిక్షణ లేకపోవడం, బ్యాటర్లు బాధ్యతగా ఆడకపోవడం కలిసి హైదరాబాద్ జట్టుకు భారీ నష్టాన్ని మిగిల్చాయి.

## హార్దిక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ డిలీట్

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా షాకింగ్ డెసిషన్ తీసుకున్నాడు. బుధవారం సాయంత్రం ఆయన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. హార్దిక్ పేజీని ఓపెన్ చేస్తే "సారీ, ఈ పేజీ అందుబాటులో లేదు" అనే మెసేజ్ వస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో 40 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగిన ఆయన అకౌంట్ డిలీట్ కావడం వెనుక ఐపీఎల్ 2026 వైఫల్యాలే కారణమని తెలుస్తోంది. ఈ సీజన్ లో ఐదుసార్లు ఛాంపియన్స్ అయిన ముంబై టీమ్ దారుణంగా విఫలమైంది. లీగ్ స్టేజ్ లో ఆడిన 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 విజయాలు మాత్రమే సాధించి పాయింట్ల పట్టికలో 9వ స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సీజన్ ముంబై ఇండియన్స్ జట్టుకే కాకుండా హార్దిక్ పాండ్యాకు వ్యక్తిగతంగా కూడా చాలా నిరాశాజనకంగా సాగింది. గాయాలు, ఫామ్ లేమితో ఇబ్బంది పడిన ఆయన ఆడిన 8 ఇన్నింగ్స్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేయగలిగాడు. బౌలింగ్‌లోనూ పెద్దగా ఇంపాక్ట్ చూపించలేక కేవలం 3 వికెట్లు మాత్రమే పడగొట్టారు. కెప్టెన్‌గా, ప్లేయర్ గా ఆశించిన స్థాయిలో రాణించలేకపోవడంతో గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ఆయనపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేకనే ఆయన ఇన్‌స్టాగ్రామ్ నుండి తప్పుకుని ఉంటారని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. టీమిండియా మాజీ బ్యాటర్ వసీం జాఫర్




తన యూట్యూబ్ ఛానెల్‌లో ముంబై ఇండియన్స్ ఫ్యూచర్ ప్లాన్స్ పై స్పందించాడు. వచ్చే ఏడాది ఐపీఎల్ సీజన్ లో హార్దిక్ పాండ్యాను ముంబై కెప్టెన్‌గా కొనసాగించడం తనకు ఇష్టం లేదని ఓపెన్‌గా చెప్పాడు. అయితే ఫ్రాంచైజీ ఆయనను జట్టులోనే రీటైన్ చేసుకోవాలని సూచించాడు. కెప్టెన్సీ ప్రెజర్ లేకపోతే హార్దిక్ తన పర్సనల్ గేమ్ పై ఫోకస్ పెట్టి బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇవ్వగలరని అభిప్రాయపడ్డాడు. హార్దిక్ ప్లేస్ లో కొత్త కెప్టెన్ ఎవరనే ప్రశ్నకు, ఈ స్టేజ్ లో ముంబైకి కొత్త లీడర్‌ను ఎంపిక చేయడం అంత ఈజీ కాదన్నాడు. మొత్తం 10 జట్లు ఉన్న ఐపీఎల్ పాయింట్ల పట్టికలో ముంబై ఇండియన్స్ తొమ్మిదో స్థానంలో నిలిచింది. లక్నో సూపర్ జైంట్స్ కంటే మాత్రమే ముంబై మెరుగ్గా ఉంది. తమ ఆఖరి లీగ్ మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో 30 పరుగుల తేడాతో ఓడిపోవడంతో ఈ సీజన్ లో ముంబైకి ఇది 10వ ఓటమిగా నమోదైంది. వరుస ఓటముల తర్వాత హార్దిక్ పాండ్యా తన అకౌంట్‌ను తొలగించడం క్రికెట్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అకౌంట్ డిలీషన్ తాత్కాలికమా లేక శాశ్వతమా అనే విషయంపై హార్దిక్ టీమ్ నుండి ఎలాంటి క్లారిటీ రాలేదు.




## వైభవ్ సక్సెస్ సీక్రెట్ బయట పెట్టిన జురెల్

**రాజస్థాన్ రాయల్స్ యువ బ్యాటింగ్ సంచలనం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ భయం లేని బ్యాటింగ్ శైలిపై అతని జట్టు సహచరుడు, టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సాధారణంగా టీనేజ్ వయసులో ఉండే ఆటగాళ్లు బంతి కంటే బౌలర్ ఎవరా అని ఎక్కువగా ఆలోచిస్తారని, కానీ వైభవ్ మాత్రం తన ముందు ఎవరు బౌలింగ్ చేస్తున్నారనే విషయాన్ని అస్సలు పట్టించుకోడని జురెల్ పేర్కొన్నాడు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ అంతటా వైభవ్ సూర్యవంశీ దిగ్గజ బౌలర్ల రికార్డులను, వారి పేరు ప్రతిష్టలను ఏమాత్రం లెక్కచేయకుండా ఆడాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, జోష్ హేజిల్‌వుడ్, కగిసో రబడ వంటి ప్రపంచ స్థాయి ఛాంపియన్ బౌలర్లను సైతం ఈ కుర్రాడు తన అద్భుతమైన హిట్టింగ్‌తో వణికించాడు. ఈ జాబితాలోకి తాజాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ కూడా చేరాడు.**

బుధవారం జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో, మల్టిపుల్ వరల్డ్ కప్ విన్నర్ మరియు క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత తెలివైన బౌలర్లలో ఒకరైన ప్యాట్ కమిన్స్‌ను సైతం వైభవ్ సూర్యవంశీ బెంబేలెత్తించాడు. వరుస సిక్సర్లతో కమిన్స్ వ్యూహాలకు పదును లేకుండా చేశాడు. వైభవ్ ఫ్రీ-ఫ్లోయింగ్ బ్యాట్ స్వింగ్‌ను అడ్డుకోవడానికి కమిన్స్ లెగ్-స్టంప్ లైన్‌లో ఫుల్ లెంగ్త్ బంతులు వేయడానికి ప్రయత్నించాడు. అయితే, వైభవ్ క్షణాల్లో తన పొజిషన్‌ను మార్చుకుని, ఆ ఆస్ట్రేలియా దిగ్గజ బౌలర్ తలపై నుంచే బంతిని సిక్సర్‌గా మలిచాడు. ఆ తర్వాత కమిన్స్ వేసిన షార్ట్ పిచ్ బంతిని థర్డ్ మ్యాన్ మీదుగా బౌండరీ అవతలకు పంపాడు. తర్వాతి బంతిగా వచ్చిన స్లోయర్ డెలివరీని కూడా అంతే సూటిగా లాంగ్ ఆన్ మీదుగా స్టేడియం వెలుపలికి బాదాడు. ఈ దెబ్బతో కేవలం మూడో ఓవర్ వచ్చేసరికే వైభవ్‌ను ఎలా అడ్డుకోవాలో తెలియక కమిన్స్ పూర్తిగా చేతులెత్తేశాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ కేవలం 29 బంతుల్లోనే 97 పరుగులు చేసి రాజస్థాన్‌కు విజయాన్ని అందించాడు. కేవలం ఒకే ఒక్క హిట్‌తో క్రిస్ గేల్ పేరిట ఉన్న ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును అందుకునే అవకాశాన్ని తృటిలో మిస్ చేసుకున్నాడు. వైభవ్ బ్యాటింగ్‌ను చాలా దగ్గరగా గమనించిన ధ్రువ్ జురెల్, ఈ వండర్ కిడ్ గురించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను మీడియాతో పంచుకున్నాడు. "నేను వైభవ్‌లో గమనించిన అత్యుత్తమ విషయం ఏంటంటే, అతను మ్యాచ్ కోసం ఎలాంటి ముందస్తు ప్రణాళికలు వేసుకోడు. ఎందుకంటే అతను నెట్స్‌లో విపరీతంగా ప్రాక్టీస్ చేస్తాడు. తన సామర్థ్యంపై అతనికి పూర్తి నమ్మకం ఉంది. మైదానంలోకి అడుగుపెట్టిన ప్రతిసారీ అతను అదే నమ్మకంతో ఆడతాడు. తన వల్ల ఈ పని కాదు అనే చిన్న అనుమానం కూడా అతని మైండ్‌లో ఉండదు." అని జురెల్ ప్రశంసించాడు. ప్రస్తుత టోర్నీలో ఆరు హాఫ్ సెంచరీలతో తానే స్వయంగా సూపర్ ఫామ్‌లో ఉన్న జురెల్, తనకంటే చిన్నవాడైన వైభవ్ బ్యాటింగ్‌ను ప్రత్యేకంగా మార్చే మరో కోణాన్ని కూడా వివరించాడు. "మనం ఏదైనా క్రికెట్ అకాడమీకి వెళ్లినప్పుడు కోచ్‌లు సాధారణంగా ఒక మాట చెబుతారు.. 'బౌలర్‌ను చూడొద్దు, కేవలం బంతిని మాత్రమే గమనించండి' అని. కానీ 17 లేదా 18 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు మనం సహజంగానే బౌలర్ వైపు చూస్తాం. అతను అంతర్జాతీయ స్టార్, పెద్ద పేరున్న బౌలర్ అని ఒత్తిడికి లోనవుతాం. కానీ వైభవ్ మాత్రం నిజంగానే కేవలం బంతిని మాత్రమే చూస్తాడు, బౌలర్ ఎవరో అతనికి అనవసరం. 'నాకు ఏ బౌలర్ అయినా ఒకటే, ఎవరికీ నేను భయపడను' అనేదే అతని ఏకైక మంత్రం" అని ధ్రువ్ జురెల్ ముగించాడు.

## ఐపీఎల్‌లో హనీ ట్రాప్ కలకలం..

ఐపీఎల్ 2026 సీజన్ ముగింపు దశకు చేరుకుంటున్న వేళ.. తెరవెనుక వివాదాలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ నెల ప్రారంభంలో బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా మీడియా సమావేశంలో ఉపయోగించిన హనీ-ట్రాప్ అనే పదం క్రికెట్ వర్గాల్లో పెద్ద దుమారానికి కారణమైంది. ఈ వ్యాఖ్యలు బయటకు రాగానే సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికారు చేశాయి. కొందరు ఆకతాయిలు ఏకంగా ఐపీఎల్ క్రికెటర్ల భార్యలు, పార్ట్‌నర్లను టార్గెట్ చేస్తూ ట్రోలింగ్, వేధింపులకు దిగడంతో గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ వివాదంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ తాజాగా స్పందిస్తూ కీలక వివరణ ఇచ్చారు. ప్రస్తుత ఐపీఎల్ సీజన్లో ఎలాంటి హనీ-ట్రాపింగ్ ఉదంతాలు తమ దృష్టికి రాలేదని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎల్ అనేది అత్యంత పారదర్శకంగా, స్వచ్ఛంగా సాగుతున్న టోర్నమెంట్ అని, ఇలాంటి లేనిపోని పుకార్లను నమ్మవద్దని ఆయన అభిమానులను కోరారు. అయితే ఈ సీజన్లో ఆటగాళ్లు, సపోర్ట్ స్టాఫ్, ఫ్రాంచైజీల మేనేజ్‌మెంట్ వైపు నుంచి కొన్ని క్రమశిక్షణా ఉల్లంఘనలు, ప్రోటోకాల్ వివాదాలు జరిగిన మాట నిజమేనని బీసీసీఐ అంగీకరించింది. ఇలాంటి సంఘటనలను ముందే అరికట్టకపోతే టోర్నమెంట్‌తో పాటు బోర్డు ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా 10 ఐపీఎల్ ఫ్రాంచైజీల సీఈఓలకు ఒక సుదీర్ఘమైన హెచ్చరిక లేఖ రాశారు. ఆటగాళ్ల భద్రత, లీగల్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని అపరిచిత వ్యక్తులను హోటల్ గదుల్లోకి రానివ్వకూడదని, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్ కచ్చితంగా పాటించాలని అందులో ఆదేశించారు. లీగ్ సాఫీగా సాగుతోందని చెబుతూనే, రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఈ-సిగరెట్ లేదా వేపింగ్ చేసిన ఉదంతాన్ని ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ప్రస్తావించారు. టీవీ లైవ్ బ్రాడ్‌కాస్ట్‌లో రియాన్ పరాగ్ వేప్ పట్టుకుని కనిపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. ఇలాంటి చిన్నపాటి సంఘటనలను మనం ముందే నివారించాల్సి ఉండాల్సిందని, ఆ ఒక్క వివాదం మినహా ఈ సీజన్లో ఎలాంటి పెద్ద తప్పులు జరగలేదని ఆయన అన్నారు. సెక్రటరీ దేవజిత్ సైకియా చేసిన నిర్దిష్ట వ్యాఖ్యల గురించి తనకు పూర్తి సమాచారం లేదని, దానిపై ఆయనే మాట్లాడాలని ధుమాల్ పేర్కొన్నారు. వివాదాలను పక్కనబెడితే, ఆట పరంగా ఐపీఎల్ 2026 సీజన్ అత్యంత అద్భుతంగా సాగిందని ఐపీఎల్ ఛైర్మన్ కొనియాడారు.

## సత్తా చాటిన భారత అథ్లెట్లు!

మహిళా షూటర్ ఈషా సింగ్ సరికొత్త చరిత్ర సృష్టించింది. జర్మనీ వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (×ఙూఖీ) వరల్డ్‌కప్ మ్యూనిచ్‌లో ఈషా కొత్త బెంచ్ మార్క్ క్రియేట్ చేసింది. 25 మీటర్ల మహిళల పిస్టల్ ఈవెంట్‌లో ఈషా 50కిగానూ 43 స్కోర్ చేసింది. ఈ ఈవెంట్‌లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. దీంతో సరికొత్త రికార్డుతోపాటు ఈషా స్వర్ణ పతకం గెలుచుకుంది. రెండో రోజు జరిగిన పోటీలో 21ఏళ్ల ఈషా, జర్మనీకి చెందిన మాజీ ప్రపంచ ఛాంపియన్ డోరీన్ వానెకాంప్‌తో పోటీ పడింది. 5 పాయింట్ల తేడాతో ప్రత్యర్థిని ఓడించిన ఈషా గోల్డ్ పట్టేసింది. ఒలింపిక్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఈషా ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించింది. తొలి మూడు సిరీస్‌లలోనూ పర్ఫెక్ట్ స్కోర్లు సాధించి, ప్రత్యర్థులపై భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ క్రమంలోనే కిమ్ యే-జి (కొరియా) నెలకొల్పిన 42 పాయింట్ల ప్రపంచ రికార్డును ఈషా బద్దలు కొట్టింది. ఇక ఈ పోటీలో మూడో స్థానంలో నిలిచిన మిరోస్లావా (బల్గేరియా) మిన్‌చెవా కాంస్య పతకాన్ని గెలుచుకుంది. స్వర్ణ పతకం గెలిచిన తర్వాత ఇషా సింగ్ మాట్లాడుతూ, "నాకు మ్యూనిచ్ చాలా ముఖ్యమైనది. ఇక్కడ షూటింగ్ పోటీలలో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. టాప్-8 లోకి రావడం అంత సులభం కాదు. నేను ఇక్కడికి రావడం ఇది మూడోసారి. అందుకే ఈసారి ఎలాగైనా గెలవాలని కోరుకున్నాను" అని తెలిపింది. అలాగే ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ఒత్తిడి గురించి మాట్లాడుతూ, "నేను అస్సలు ప్రశాంతంగా లేను. ఒకానొక సమయంలో నా ఎడమ చేయి వణికింది.
చాలా భయం వేసింది. కానీ మన క్రీడలో ఆ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. అనుభవం అంటే అదే" అని ఈషా పేర్కొంది. మరోవైపు భారత పారాఅథ్లెట్ సుమిత్ అంటిల్ కూడా రికార్డు సృష్టించాడు. బెంగళూరు వేదికగా జరిగుతున్న 8వ ఇండియన్ ఓపెన్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో, సుమిత్ క్రీడా ప్రపంచాన్ని నివ్వెరపరిచే అద్భుత ఘనతను అందుకున్నాడు.
భారత ఈ స్టార్ జావెలిన్ త్రోయర్ తన కెరీర్‌లో ఏడోసారి ప్రపంచ రికార్డును బద్దలు కొట్టి, చరిత్ర పుటల్లో మరో సువర్ణ అధ్యాయాన్ని లిఖించాడు. బుధవారం శ్రీ కంఠీరవ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఖీ64 విభాగం పోటీలో 27ఏళ్ల సుమిత్ 74.82 మీటర్ల భారీ త్రో విసిరి వరల్డ్ రికార్డ్ నెలకొల్పాడు. పారా అథ్లెట్లలో ఇదే లాంగెస్ట్ త్రో. ఇదివరకు కూడా ఈ విభాగంలో అత్యధిక దూరం బల్లెం విసిరిన రికార్డు కూడా సుమిత్‌పైనే ఉంది. 2023 ఆసియా పారా గేమ్స్‌లో అతడు 73.29 మీటర్ల దూరం విసిరి అప్పుడు రికార్డు కొట్టాడు. దీన్ని తాజాగా బ్రేక్ చేశాడు. అయితే 2019 నుంచి అతడు ఈ విభాగంలో వరుసగా ప్రపంచ రికార్డులను నెలకొల్పుతూనే ఉన్నాడు. 2019లో ఇటలీలో జరిగిన ప్రపంచ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్‌తో సుమిత్ ప్రస్థానం ప్రారంభమైంది. అక్కడ అతను 61.32 మీటర్ల త్రో తో తొలిసారి ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆ తర్వాత 2021లో జరిగిన టోక్యో పారాలింపిక్స్‌లో స్వర్ణ పతకాన్ని గెలుచుకునే క్రమంలో మూడుసార్లు ప్రపంచ రికార్డును బద్దలు కొట్టాడు. ఆ పోటీలో సుమిత్ వరుసగా 66.95 మీటర్లు, 68.08 మీటర్లు, 68.55 మీటర్ల త్రోలు విసిరి చరిత్ర సృష్టించాడు. అదే సంవత్సరం ఆఖర్లో ఇండియన్ ఓపెన్‌లో 68.62 మీటర్ల త్రో తో మరో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఆపై 2023 హాంగ్‌జౌ ఆసియా పారా గేమ్స్‌లో 73.29 మీటర్ల త్రో తో సుమిత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. తాజాగా బెంగళూరులో 74.82 మీటర్ల దూరం విసిరి మళ్లీ తన రికార్డును తానే బద్దలు కొట్టాడు.



# ప్రధాని మోదీ గారు 'పెద్ది' గురించి అడిగారు

**గ్రామాలకు సాధికారతను అందించే కాన్సెప్ట్‌తో ఈ సినిమా ఉంటుందని చెప్పాను**

**ఇది అందరినీ ఇన్‌స్పైర్ చేస్తూ లార్జ్ స్కేల్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా**

**ఢిల్లీ ప్రెస్ మీట్‌లో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా 'పెద్ది' దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన గ్లింప్స్, రెండు చార్ట్ బస్టర్ పాటలు, పవర్ ఫుల్ థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. పెద్ది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానుంది. జూన్ 3న ప్రత్యేక ప్రీమియర్‌లు ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం ఢిల్లీలో గ్రాండ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఢిల్లీ ప్రెస్ మీట్ లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా కోసం మేమంతా ఎంతో నిజాయితీగా పనిచేశాం. అంకితభావం కలిగిన దర్శకుడు బుచ్చిబాబు గారు, నిర్మాత సతీష్ గారు, లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ గారు, బోమన్ ఇరానీ గారు, దివ్యేందు ఇలా అద్భుతమైన టీమ్‌తో కలిసి పని చేయడం చాలా ఆనందంగా అనిపించింది. దేవుడి దయ వల్లే ఇదంతా సాధ్యమైందని భావిస్తున్నాను. గత రెండున్నర సంవత్సరాలుగా ఎంతో డెడికేషన్‌తో ఈ సినిమా చేశాం. ఇది చాలా గొప్ప ఎంటర్‌టైనర్. ప్రేక్షకులను ఇన్‌స్పైర్ చేసే సినిమా. ఈ సినిమాను పిల్లలతో కలిసి థియేటర్లలో చూడండి. వాళ్లు చాలా ఇన్‌స్పైర్ అవుతారు. ఇది మట్టి వాసన ఉన్న కథ. గతంలో నేను చేసిన రూరల్ బ్యాక్‌డ్రాప్ సినిమాలన్నీ కూడా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి.

భారతదేశంలోని అత్యుత్తమ ఆటగాళ్లు చాలామంది ట్రైబల్ ప్రాంతాల నుంచే వచ్చారు. నేను ఇటీవల ఢిల్లీలో ప్రధాని మోదీ గారిని కలిసినప్పుడు పెద్ది దేనికి గురించి అని అడిగారు. గ్రామాలకు సాధికారతను అందించే కాన్సెప్ట్‌తో ఈ సినిమా ఉంటుందని చెప్పాను. అప్పుడు ఆయన ఒక ఆసక్తికరమైన విషయం చెప్పారు. వెస్ట్ బెంగాల్‌లో ప్రచారం చేస్తున్నప్పుడు కొంతమంది యువకులు పైన జెర్సీ, కింద లంగోటా ధరించి కనిపించారని, వాళ్లు ఒక మారుమూల గ్రామం నుంచి వచ్చామని చెప్పారు.

దాదాపు 40 ఏళ్ల క్రితం ఆ గ్రామం నుంచి మొహమ్మద్ అనే వ్యక్తి భారత ఫుట్‌బాల్ జట్టుకు ఆడాడు. ఇప్పుడు అదే గ్రామం నుంచి 80 శాతం మంది ఫుట్‌బాల్ ఆడుతున్నారు. ఒక్క వ్యక్తి స్ఫూర్తి ఎంత పెద్ద మార్పు తీసుకురాగలదో అది చూపిస్తుంది. 'పెద్ది' కూడా అలాంటి ఒక కథ. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన యువకుడు తన ఐడెంటిటీ కోసం ఎలా పోరాడాడనేది పెద్దిలో చూస్తారు. ఈ పాత్రకు ఏం కావాలో అంతా ప్రాణం పెట్టి చేశాను. జూన్ 4న సినిమా విడుదల అవుతోంది. అందరూ థియేటర్లలో చూసి సపోర్ట్ చేయాలి. ఇది లార్జ్ స్కేల్ థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా. మీకు సినిమా నచ్చితే తప్పకుండా ప్రమోట్ చేయండి. అందరికీ థాంక్యూ. హీరోయిన్ జాన్వి కపూర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను చాలా అద్భుతమైన పాత్ర చేశాను. డైరెక్టర్ బుచ్చిబాబు గారు ఆ క్యారెక్టర్‌ను చాలా చక్కగా డిజైన్ చేశారు. నేను పూర్తిగా ఆయన విజన్‌ను ఫాలో అయ్యాను. రామ్ చరణ్ గారితో పనిచేయడం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. ఆయన ఎనర్జీ అద్భుతంగా ఉంటుంది. ఇది చాలా రూటెడ్ ఫిల్మ్. ఇండియాలో, ఇండియన్స్ కోసం నిర్మించిన సినిమా. ఇలాంటి గొప్ప సినిమాలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది.

ఎంతో హార్డ్‌వర్క్‌తో ఈ సినిమా చేశాం. తప్పకుండా జూన్ 4న ఫ్యామిలీతో కలిసి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా మీ అందరినీ ఇన్‌స్పైర్ చేస్తుంది. బోమన్ ఇరానీ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. రామ్ చరణ్ గారు అమేజింగ్ స్టార్. ఆయన డాన్స్, ఎనర్జీ అన్నీ అద్భుతంగా ఉంటాయి.




ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయడానికి ఆయన ప్రాణం పెట్టి పనిచేస్తారు. మనందరం ఆయన స్ఫూర్తిని అభినందించాలి. డైరెక్టర్ బుచ్చిబాబు గారు చాలా పాషనేట్ ఫిల్మ్‌మేకర్. ఆయన కథ చెప్పినప్పుడే నాకు చాలా నచ్చింది. వెంటనే ఇలాంటి సినిమాలో భాగం కావాలని నిర్ణయించుకున్నాను. ఈ సినిమా చేస్తూ చాలా ఎంజాయ్ చేశాను. అద్భుతమైన లొకేషన్స్‌లో ఈ సినిమాను చిత్రీకరించారు. ఈ చిత్రంలో భాగం కావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా మీకు చాలా మంచి ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది. దివ్యేందు శర్మ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నేను చాలా ఇంటెన్స్ రోల్ చేశాను. ఇది నా తొలి తెలుగు చిత్రం. ఇలాంటి అద్భుతమైన సినిమాతో తెలుగులో పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది. రామ్ చరణ్ గారితో కలిసి పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా, నా పాత్ర నా అంచనాలకు మించి అద్భుతంగా వచ్చింది. రత్నవేలు గారు చాలా అద్భుతంగా చిత్రీకరించారు. ఇందులో రామ్ చరణ్ గారి 'పెద్ది' పాత్ర, తన గుర్తింపు కోసం చేసే పోరాటం ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. జూన్ 4న ఈ సినిమాను తప్పకుండా థియేటర్లలో చూడాలని కోరుకుంటున్నాను. నిర్మాత వెంకట సతీష్ కిలారు మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఇది ఒక అద్భుతమైన సినిమా. ఈ చిత్రాన్ని నిర్మించినందుకు చాలా గర్వంగా ఫీల్ అవుతున్నాను. ప్రతి ఒక్కరూ ఎంతో అంకితభావంతో పనిచేశారు. మాకు ఎంతగానో సహకరించారు. రామ్ చరణ్ గారికి, జాన్వి గారికి, మా డైరెక్టర్ బుచ్చిబాబు గారికి, అలాగే ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది చాలా రూటెడ్ స్టోరీ. ఎమోషనల్, ఎంటర్‌టైనింగ్ అంశాలతో పాటు చాలా గ్రాండ్ స్కేల్‌లో తెరకెక్కించాం. అందరూ పిల్లలు, ఫ్యామిలీతో కలిసి ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను.

## ఇద్దరు స్టార్ హీరోయిన్స్‌తో 'ఆల్ఫా'వంటి భారీ యాక్షన్ ఫిల్మ్‌ను ఇండియాలో తీయడం నిజంగా అద్భుతం!.

### ఆలియా భట్‌తో పోటాపోటీగా యాక్షన్ సన్నివేశాలు చేయడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపించింది: యాక్షన్ స్టార్ బాబీ డియోల్

యశ్ రాజ్ ఫిల్మ్ రూపొందిస్తోన్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా' లో నటించటం చాలా సరదాగా అనిపించిందని అంటున్నారు బాలీవుడ్ యాక్షన్ స్టార్ బాబీ డియోల్. వ్యక్తులను చంపటానికి శిక్షణ ఇచ్చి పెంచి పెద్ద చేసిన ఓ హంతకురాలి కథతో ఈ సినిమా రూపొందుతోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మరో హీరోయిన్ శర్వారి కూడా నటిస్తోంది. ఇద్దరు హీరోయిన్స్ నటిస్తోన్న ఈ ఫుల్ యాక్షన్ మూవీ ఇండియాలో రూపొందటం చాలా సంతోషంగా ఉందని బాబీ అన్నారు. కచ్చితంగా ఈ ఆల్ఫా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబీ డియోల్ మాట్లాడుతూ ''నాకు రణ్‌భీర్ కపూర్, ఆలియా భట్ అంటే చాలా ఇష్టం. వాళ్లిద్దరితో కలిసి పని చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటుండేవాడిని. రణ్‌భీర్ కపూర్‌తో అనిమల్ సినిమా చేశాను. ఇప్పుడు ఆలియా భట్‌తో ఆల్ఫా సినిమా చేస్తున్నాను. ఇది నిజంగా నాకెంతో ఆనందాన్నిచ్చే విషయం. ఇండియన్ సినిమాలో ఇద్దరు హీరోయిన్స్ యాక్షన్ సన్నివేశాల్లో నటించటం చాలా గొప్ప విషయం. సినిమా నాకెంతో నచ్చింది. ఎందుకంటే ఇది నాకు కొత్తగా, ఫ్రెష్‌గా ఉంది. ప్రేక్షకులకు థియేటర్స్‌లో ఓ కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ వస్తుంది. ఆలియా భట్ యాక్షన్ సన్నివేశాల్లో నటించిన తీరు.. అందుకు ఆమె సన్నద్ధమైన తీరు నన్నెంతగా ఆకట్టుకుంది. ఎంతో కఠినమైన యాక్షన్ సీక్వెన్స్‌లో ఆమె అద్భుతంగా నటించింది. నేను కలిసి పని చేసిన నటీనటుల్లో ఆలియా భట్ చాలా కష్టపడే తత్వమున్న వ్యక్తి. చాలా నిజాయతీతో పని చేస్తుంది. షూటింగ్‌కు వచ్చే ముందు బాగా సన్నద్ధమవుతుంది. ఎంతో శ్రద్ధతో సెట్స్‌లో పని చేస్తుంది. ఇప్పటి వరకు ఆమె ఇలాంటి పాత్రలో నటించలేదు. అలాంటి పాత్ర కోసం ఆమె సన్నద్ధమైన తీరు చూసి నేను ఆశ్చర్యపోయాను. యాక్షన్ సీక్వెన్స్‌లు చేయటం అంత సులభం కాదు. ఆమె తన శక్తినంతా పెట్టి సినిమా చేయటం నిజంగా గొప్ప విషయం. నిర్మాత ఆదిత్య చోప్రా, నిర్మాత శివ్ రవాలికి యాక్షన్ సన్నివేశాలు రా అండ్ రియల్‌గా కనిపించాలంటే ఎలా చేయాలనే దానిపై పూర్తి క్లారిటీ ఉంది. కాబట్టి ఈ షూటింగ్‌ను పూర్తి చేయటానికి మేం చాలా కష్టపడ్డాం. అయితే రేపు థియేటర్స్‌లో ఆడియెన్స్ సినిమాను హాయిగా కూర్చుని ఆస్వాదిస్తారు'' అన్నారు. 'ఆల్ఫా' మూవీని గ్లోబల్ హిట్ సిరీస్ రైల్వే మెన్ ఫేమ్ శివ్ రవాలి తెరకెక్కిస్తున్నారు. అనీల్ కపూర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. జూలై 10న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ అవుతుంది.



## ఆగష్టు 14న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల కానున్న 'విశ్వనాథ్ & సన్స్'

సూర్య – వెంకీ అట్లూరి కలయికలో రూపొందుతోన్న 'విశ్వనాథ్ & సన్స్' చిత్రం ఈ స్వాతంత్ర్య దినోత్సవ వారాంతంలో ఒక అద్భుతమైన కుటుంబ వినోదాన్ని అందించడానికి ప్రేక్షకుల ముందుకు రానుంది. సూర్య అభిమానులతో పాటు, సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫ్యామిలీ డ్రామా 'విశ్వనాథ్ & సన్స్' ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 14న ఘనంగా థియేటర్లలో విడుదల కానుంది. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. భావోద్వేగాలు, హాస్యం, హృదయాన్ని తాకే కుటుంబ అనుబంధాలతో ఈ సినిమా ప్రేక్షకులకు పూర్తి స్థాయి వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతోంది. టీజర్, టైటిల్ ప్రకటన వెలువడినప్పటి నుంచే ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా చిన్నారితో కలిసి సూర్య కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్లు ఆయన వింటేజ్ చార్మ్‌ను గుర్తు చేస్తూ కుటుంబ ప్రేక్షకులను తక్షణమే ఆకట్టుకున్నాయి. 'సార్/వాథి', 'లక్కీ భాస్కర్' వంటి వరుస విజయవంతమైన చిత్రాలను అందించిన దర్శకుడు వెంకీ అట్లూరి, మరోసారి బలమైన కుటుంబ విలువలు, హృద్యమైన కథనం కలిగిన ఒక ఫీల్ గుడ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌ను అందించబోతున్నారు. ఈ చిత్రంలో మమితా బైజు, రాధికా శరత్‌కుమార్, రవీనా టాండన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తుండగా, నిమిష్ రవి ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు చేపట్టగా, బంగ్లాన్ కళా దర్శకుడిగా పనిచేస్తున్నారు. 'విశ్వనాథ్ & సన్స్' ప్రేక్షకుల మనసులు గెలుచుకొని, ఈ ఏడాది అత్యంత ఆదరణ పొందిన కుటుంబ వినోద చిత్రాలలో ఒకటిగా నిలుస్తుందనే అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. తమిళనాడులో ఈ చిత్రాన్ని థింక్ స్టూడియోస్ విడుదల చేయనుండగా, రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.



## 'అప్పి హద్ద్ సే' చిత్రంలోని 'తేరా హీ కరమ్ తేరా సహారా చాహియే' పాట అద్భుతమైన విజయం

### 6 మిలియన్ వ్యూస్ దిశగా దూసుకుపోతున్న మ్యూజికల్ సెన్సేషన్!

'అప్పి హద్ద్ సే' చిత్రంలోని పాటకు లభిస్తున్న విశేష స్పందనను చిత్ర హీరో నజీర్ సినిమా మరియు సాంగ్ విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా ఈ చిత్రంలోని 'తేరా హీ కరమ్ తేరా సహారా చాహియే' అనే పాట సంగీత ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కేవలం 3 మిలియన్ల రీచ్‌తో మొదలైన ఈ పాట, ప్రస్తుతం ప్రేక్షకుల అమితమైన ఆదరణతో ఏకంగా 6 మిలియన్ మైలురాయిని చేరువలో ఉంది . ఈ పాట సోషల్ మీడియాలోనూ, మ్యూజిక్ ప్లాట్‌ఫామ్స్‌లోనూ ట్రెండింగ్‌లో ఉంటూ సంగీత ప్రపంచంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఈ కార్యక్రమంలో ఎడిటర్ జమీర్ షేక్ మాట్లాడుతూ, పాట నిర్మాణంలోని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఆయన మాట్లాడుతూ: "ఒక పాటను ఎడిట్ చేయడంలో భావోద్వేగమే ప్రధానమైనది. సంగీతానికి మరియు లిరిక్స్‌కు తగినట్లుగా విజువల్స్‌ను పర్ఫెక్ట్‌గా మ్యాచ్ చేయడానికి నేను మూడు వేర్వేరు వెర్షన్‌లపై పనిచేశాను. గీత రచయిత నజీర్ గారి సాహిత్యం, నటీనటుల అభినయం, మరియు మా టీమ్ సమన్వయం వల్లే ఈ పాట ఇంతటి ఘనవిజయాన్ని అందుకుంది. ఈ గొప్ప అవకాశం కల్పించిన 'లూమినస్ ఎంటర్‌టైన్‌మెంట్స్' (Luminous Entertainments) వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు," అని తెలిపారు. ప్రేక్షకులు తమ పాటకు అందిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాట సాగుతున్న వేగం చూస్తుంటే, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులను సృష్టిస్తుందని చిత్ర యూనిట్ నమ్మకం వ్యక్తం చేసింది.



## ది రెడ్ బ్యాగ్' చిత్రం నుంచి హీరోయిన్ రాధ్య పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్

డిఫరెంట్ కాన్సెప్ట్, కంటెంట్‌తో కొత్త నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి, మెమరీ మేకర్స్ బ్యానర్ మీద 'ది రెడ్ బ్యాగ్' అనే సినిమాని నిర్మిస్తున్నారు. బ్యాగ్ చుట్టూ తిరిగే ఈ మూవీకి రవి కుమార్ సీరపు కథ, కథనం, దర్శకత్వ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. ఈ చిత్రంలో కబీర్ సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక, స్నేహా సింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బదల్, భార్గవి తదితరులు ముఖ్య



పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు సినిమాపై అంచనాల్ని పెంచేశాయి. రీసెంట్‌గా రాశీ పాత్రకు సంబంధించిన పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. తాజాగా హీరోయిన్ రాధ్య పాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఆమెను చూపించిన తీరు, గన్ను పట్టుకున్న విధానం, చేతిలో ఉన్న ఆ వస్తువు ఇలా అన్నీ హైలెట్ అవుతున్నాయి. పవర్ ఫుల్ లుక్‌లో రాధ్య అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ చిత్రాన్ని త్వరలోనే రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తొలి సినిమానే అయినా, నిర్మాత హరికృష్ణ సోమిశెట్టి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ బడ్జెట్‌తో చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీకి శేఖర్ మోపూరి సంగీతమందించగా.. ప్రియేష్ గురుసామి కెమెరామెన్‌గా, శివ శర్వాని ఎడిటర్‌గా పని చేశారు. త్వరలోనే టీజర్‌తో మూవీపై మరింత బజ్ క్రియేట్ చేయనున్నారు.

## యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్ "సమవర్తి" మూవీ నుంచి 'బిహైండ్ ది వుడ్స్ ఆఫ్ సమవర్తి' (మేకింగ్ ) రిలీజ్

వైవిధ్యమైన చిత్రాల్లో నటిస్తూ హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు యంగ్ టాలెంటెడ్ హీరో సత్యదేవ్. ఆయన హీరోగా నటిస్తున్న కొత్త చిత్రానికి "సమవర్తి" అనే టైటిల్ ను ఖరారు చేశారు. ఈ రోజు ఈ చిత్ర టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. సత్యదేవ్ హీరోగా నటిస్తున్న 16వ చిత్రమిది. "సమవర్తి" సినిమాను రుద్ర పిక్చర్స్ బ్యానర్ & పంచభూత ప్రొడక్షన్స్, స్ పై శివచరణ్ రెడ్డి జక్కిడి, శశిధర్ రెడ్డి పడమటి నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్. వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్న ఈ సినిమా త్వరలోనే తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు "సమవర్తి" సినిమా నుంచి 'బిహైండ్ ది వుడ్స్ ఆఫ్ సమవర్తి' (మేకింగ్) రిలీజ్ చేశారు. విష సర్పాలు, క్రూర మృగాలు ఉన్న ప్రమాదకరమైన అడవుల్లో "సమవర్తి" షూటింగ్ ఎంత సాహసోపేతంగా చేశారో ఈ గ్లింప్స్ లో



కనిపిస్తోంది. సౌతిండియాలోని 7 అరణ్య ప్రాంతాల్లో, ఇప్పటిదాకా ఎవరూ వెళ్లని 42 లొకేషన్స్ లో ఈ సినిమా షూటింగ్ చేయడం విశేషం. 'సృష్టికైనా, వినాశనానికైనా ఒక పిలుపు రావాలి, ఒక పోరాటం పుట్టాలి, ఒక చిన్న యుద్ధం జరగాలి..' అంటూ "సమవర్తి" కథలోని సంఘర్షణను తెలియజేశారు మేకర్స్. గ్లింప్స్ చివరలో 'ఇక్కడ స్వర్గానికైనా చావే కావాలి తమ్ముడు..' అనే హుక్ లైన్ ఆసక్తి కలిగిస్తోంది. ఇప్పటికే రిలీజ్ చేసిన "సమవర్తి" సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ హ్యూజ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ప్రత్యేకంగా ఎకోలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ అనే కొత్త జానర్ ఈ ప్రాజెక్ట్‌పై మరింత ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచుతోంది. ఈ చిత్రంతో సత్యదేవ్ పూర్తిగా కొత్త జోన్‌లోకి అడుగుపెడుతూ, ఫుల్–ఫ్లెడ్జ్‌డ్ యాక్షన్ స్పేస్ వైపు గేర్ మార్చారు.

Published ,printed and owend by Sudheer Kumar Katepally printed at Sree sesha Sai enterprises , plot no .98/part 1,co-operative industrial estate phase-II, Gandhi nagar Hyderabad,Medchal Malkajgiri , Telangana-500037. Published at 6-3-553,Flat no .G2, CLassic Court Ane A, opp:NKM Grand hotel, Erramanzil Colony, Somajiguda, Hyderabad, Telangana-500082.Editor : Sudheer kumar katepally ph: 9000657700 PRGI NO: TGTEL/26/A2380